ఎస్టీల భూములు చేజిక్కించుకోవడం అన్యాయం : సీపీఐ జిల్లా కార్యదర్శి

విశాలాంధ్ర-గార/బూర్జ : ఎస్టీలకు సంబంధించిన భూములను పెత్తందారులు దొంగ రిజిస్ట్రేషన్ల ద్వారా చేజిక్కించుకోవడం అన్యాయమని, దీనిపై బాధితులు తరఫున సిపిఐ పార్టీ పోరాటాలు చేస్తుందని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి అన్నారు. బుర్జ మండలం మాసానపుట్టి గ్రామంలోని శనివారం ఆయన బాధితులను సందర్శించి భరోసాను కల్పించారు. అనంతరం మాట్లాడుతూ ఎస్టీలకు ఎన్నో ఏళ్ల క్రితం ప్రభుత్వం పంపిణీ చేసిన భూములను కొంతమంది పెత్తందారులు దొంగ పత్రాలను సృష్టించి లాక్కున్నారని ఆరోపించారు. గిరిజనుల అమాయకత్వాన్ని కొందరు ఈవిధంగా వినియోగించుకోవడం పట్ల ఆయన తప్పు పట్టారు. ఈ విషయంలో ప్రభుత్వం చొరవ చూపించి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గిరిజనులతో కలిసి సంబంధిత భూముల కోసం తాము పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఆయనతోపాటు సిపిఐ పార్టీ శ్రీకాకుళం నగర సహాయ కార్యదర్శి కొమర భాస్కరరావు, జిల్లా సమితి సభ్యులు అల్లిబోయిన అప్పలనాయుడు, బూర్జ మండల కార్యదర్శి పిట్ట దుర్గరావు పాటు పార్టీ నాయకులు, బాధిత భూహక్కుదారులు ఉన్నారు.

విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేత

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: ఎన్టీఆర్ మునిసిపల్ హై స్కూల్ ప్రాంగణంలో జూహిత్ నందన్ కృష్ణ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో శ్రీకాకుళం జిల్లా సిఆర్పిఎఫ్ (బాలల హక్కుల పరిరక్షణ సమితి) సభ్యులతో కలసి చదువులో ప్రతిభ కనబరిచిన నిరుపేద విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాన్ని శనివారం అందించారు. ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులుగా సమాజంలో అడుగుపెడతారు కనుక సమాజ స్పృహని, సామాజిక స్పృహని కలిగి ఉండాలని, సేవా దృక్పథంతో మెలగాలని అలాగే తల్లిదండ్రులను గురువులను గౌరవించాలని, పోటీతత్వంతో చదువులు కొనసాగించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ దేవ దత్తానంద్, పాఠశాల ఉపాధ్యాయులు, శ్రీకాకుళం జిల్లా సిఆర్పిఎఫ్ కన్వీనర్ కొత్తకోట శ్రీనివాసరావు, జనరల్ సెక్రెటరీ మొదలవలస వాసుదేవ్ కుమార్, సెక్రెటరీలు సింగూర్ ప్రవీణ్ కుమార్, బగాది మోహిని, ట్రస్ట్ సభ్యులు కిల్లం శెట్టి శేఖర్, బగాది ప్రవీణ్ కుమార్, కిల్లం శెట్టి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి బొత్సను కలిసిన దువ్వాడ బృందం

విశాలాంధ్ర-పలాస: వైసీపీ పార్టీలో ఉంటూ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజుకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న దువ్వాడ శ్రీకాంత్, దువ్వాడ హేంబాబు చౌదరి, జుత్తు నీలకంఠం, తలగాన నర్సింహులతో పాటు వారి అనుచరులు శనివారం విజయనగరం వెళ్లి విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణను కలిసారు. ఈ సందర్భంగా మంత్రి బొత్సతో వారు రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు పలాస నియోజకవర్గంలో అభ్యర్థిని మార్చాలని, మంత్రి డాక్టర్ అప్పలరాజు అయితే 2024 ఎన్నికల్లో విజయం సాధించలేరని, ఇంకెవరికైనా పార్టీ టిక్కెట్ ఇస్తే పలాస వైసీపీదేనని అన్నట్లు సమాచారం. మేము చెప్పాల్సింది చెప్పేసామని, నిర్ణయం తీసుకోవాల్సింది అధిష్టానమేనని అన్నట్లు బోగటా. దీనిపై బొత్స స్పందిస్తూ విజయవాడ వచ్చి వ్యక్తిగతంగా కలవాలని సూచించినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా మంత్రి బొత్స స్పందన బట్టి తాము వైసీపీలో కొనసాగాలా.. లేకుంటే బయటకు పోవాలా అనేది ఇంకా నిర్ణయించలేదని, కొద్ది నెలల్లో ఎన్నికలు రాబోతున్న సమయంలో తన నిర్ణయం ఉంటుందని దువ్వా శ్రీకాంత్ అన్నారు. ప్రస్తుతం ప్రజాభిప్రాయం తీసుకునే పనిలో పూర్తిగా ఉన్నామని, వారి అభిప్రాయం మేరకు తన రాజకీయ భవిష్యత్ ఆధారపడి ఉంటుందని తెలిపారు. ఒక వేళ పలాస నియోజకవర్గానికి అభ్యర్థిగా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు కొనసాగితే తమ వ్యూహం మార్చుకుంటామని స్పష్టం చేశారు. ఏదిఏమైనా రాబోయే ఎన్నికల్లో పలాస నియోజకవర్గం కేంద్ర బింధువుగా మారే పరిస్థితి నెలకొంది.

మహిళా పోలీసులకు న్యాయం చేయాలి

మంత్రి సీదిరికి వినతి అందజేసిన మహిళ పోలీసులు

విశాలాంధ్ర-కవిటి: మహిళా పోలీసులకు న్యాయం చేయాలని ఇచ్ఛాపురం సర్కిల్ మహిళా పోలీసులు మత్స్య శాఖ మంత్రి సీదిరి అప్పలరాజుకు మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ నివాసం బల్లిపుట్టుగలో వినతి పత్రం అందజేశారు. మహిళా సాధికారతే ధ్యేయంగా ఏర్పడిన మహిళా పోలీసు వ్యవస్థ నేడు కొందరి స్వార్థ పూరిత ప్రయోజనాల కోసం వేసిన కోర్టు కేసులలో నలుగుతున్నామని అన్నారు. ఎంతో ఆదర్శంగా గ్రామాలలో మహిళలకు తోడుగా ఉండే మహిళా పోలీసులకు తల్లి లాంటి హోమ్ డిపార్ట్మెంటుకు దూరం పెట్టడం తీవ్ర మనో వేదనకు గురి చేస్తుందని తెలిపారు.మహిళా సంరక్షణా కార్యదర్శిగా హోమ్ డిపార్ట్మెంట్ అండగా లేని సంరక్షణ ప్రజలకు ఎలా అందిస్తామని అన్నారు. కొందరి నిర్ణయాన్ని అందరిపై రుద్ది భవిష్యత్తు అంధకారంలోకి నెట్టివేయ వద్దని ఎప్పటిలాగానే హోమ్ డిపార్ట్మెంట్ లో మహిళా పోలీసులను కొనసాగించాలని వినతిలో పేర్కొన్నారు. వినతి అందజేసిన వారిలో ఇచ్ఛాపురం సర్కిల్ మహిళ పోలీసులు ఉషారాణి, సూర్య కుమారి, షేక్ మదర్బి, శ్రీదేవి, సాగరిక తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో తక్కువ పెట్టుబడి, అధిక దిగుబడులు

విశాలాంధ్ర-పాతపట్నం : మండలం గంగువాడ పంచాయతీ కన్నయ్య పేట గ్రామంలో ప్రకృతి వ్యవసాయ విధానంలో రైతులకు మెలకువలపై మెంటర్ దుర్గాప్రసాద్ అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా గ్రామంలో ఉండే రైతులందరికీ సమావేశపరిచి తక్కువ పెట్టుబడి తో అధిక దిగుబడులు సాధించే విధానాన్ని వివరిస్తూ ధర్మారావు అనే రైతుతో రెండు ఎకరాలలో వరి లైన్ షోయింగ్ చేయించారు. ఈ విధానం వలన వరి నాట్లు వేస్తే 20 నుంచి 25 బస్తాలు దిగుబడి మాత్రమే వస్తుందని, లైన్ షోయింగ్ చేయడం వలన ఒక ఎకరానికి అనేది 30 నుంచి 35 బస్తాల వరకు దిగుబడి వస్తుందన్నారు. ఇలా రావాలంటే ప్రతి ఒక రైతు కూడా విత్తనం నాటిన నుంచి 15 నుంచి 20 రోజులు లోపల ఆకుని నాట్లు వేసుకోవాలని కలుపు వచ్చే సమయంలో కోనా వాటర్ తో తొక్కడం ద్వారానా కలుపుని భూమిలో తొక్కడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్క దుబ్బు నుంచి 50 నుంచి 60 పిలకలు రావడం అనేది జరుగుతుంది. దీనివలన కలుపుని కూలీల కొరతను అధిగమించవచ్చు అని వివరించారు. ఈ మోడల్ వలన ప్రతి ఒక్క నెల 25వేల నుంచి 30 వేలు వరకు ఆదాయం వస్తుందన్నారు.

వైసిపి నాయకులు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు

- ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్

విశాలాంధ్ర-కవిటి : వైసిపి నాయకులు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఇచ్ఛాపురం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ బెందాళం అశోక్ అన్నారు. ఈ మేరకు శనివారం మండలం లోని రామయ్యపుట్టుగ ఎమ్మెల్యే అశోక్ క్యాంప్ కార్యాలయం వద్ద విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ మాట్లాడుతూ శుక్రవారం నాడు పుంగనూరులో మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నాయకుడు,తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు పర్యటనలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుచరులు కర్రలు, రాళ్లాడి చేయడాన్ని ఖండిస్తున్నామని వైసిపి శ్రేణులు దాడి చేస్తున్నా పోలీసులు చోద్యం చూడడం విచారకారమన్నారు. ఆరోపించారు. వైసిపి పెద్దల ఆదేశాలతోనే ఈ దాడి జరిగిందన్నారు. వైసిపి అధికారం చేపట్టిన అప్పటి నుంచి దాడులు,దౌర్జన్యం తప్ప చేసింది ఏమీ లేదన్నారు. వైసిపి రౌడీయిజంతో ప్రజలు భీతిల్లిపోతున్నారని అన్నారు. వైసిపి అరాచకత్వం నశించాలని అన్నారు. ఓటమి భయంతోనే వైసిపి నాయకులు దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. కేవలం ప్రజల్లో తెలుగుదేశంపార్టీకి రోజు రోజుకి ప్రజలలో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకనే ఇలా దాడులకు పాల్పడడం సిగ్గుచేటని అన్నారు. ఇలాంటి దాడులు ఎన్ని జరిగినా తెలుగుదేశంపార్టీ నాయకులు గాని కార్యకర్తలు గాని భయపడరని అన్నారు.మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి టైం దగ్గర పడిందని రోజులు లెక్క పెట్టుకోవాలని అన్నారు. శుక్రవారం జరిగిన విధ్వంసం పై ఎంక్వైరీ వేసి బాధ్యుల పై తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నామనీ అన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని కాలగర్భంలో కలిసిపోవడం ఖాయం మండి పడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యుడు బెందాలం రమేష్, పిరియ శివాజీ, తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుపై దాడికి నిరసనగా టీడీపీ నిరసనలు

టీడీపీ కార్యాలయం వద్ద భారీగా పోలీసులు

విశాలాంధ్ర-పలాస : పుంగనూరులో మాజీ సి.ఎం. చంద్రబాబుపై దాడికి నిరసనగా శనివారం పలాసలో టీడీపీ శ్రేణులు తమ నాయకునికి సంఘీభావం తెలిపేందుకు నిరసన కార్యక్రమం చేసేందుకు ప్రయత్నించగా పోలీసులు అడుకున్నారు. టీడీపీ కార్యాలయం వద్ద భారీగా పోలీసులు మోహరించారు. టీడీపీ ప్రధాన కార్యదర్శి గౌతు శిరీషను కార్యాలయంలో నిర్బంధించారు. టీడీపీ కార్యాలయం నుంచి కార్యకర్తలు, నాయకులు నిరసన తెలియజేసేందుకు బయటకు రాగా పోలీసులు చుట్టూ ముట్టారు. కార్యాలయం వద్ద ఉద్రిక్తత వాతావరణం చోటు చేసుకోవడంతో కాశీబుగ్గ డిఎస్పి నాగేశ్వరరెడ్డి, సి.ఐ శ్రీనివాసరావు టీడీపీ కార్యాలయం వద్దకు చేరుకొని నిరసనకు అనుమతులు లేవని స్పష్టం చేశారు. దీంతో శిరీషా కలుగుజేసుకొని తాను మాత్రమే గాంధీ విగ్రహం వద్దకు వెళ్లి నిరసన తెలిపి వస్తానని అందుకు అనుమతి ఇవ్వాలని కోరగా చివరకు డిఎస్పి ఉన్నతాధికారులతో మాట్లాడి గౌతు శిరీషాతో పాటు కేవలం ముగ్గురు నాయకులకు మాత్రమే అనుమతిస్తున్నామని చెప్పడంతో ఆమె గాంధీ విగ్రహానికి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో నిరంకుశ పాలన సాగుతోందని, తమ అదినాయకునిపై జరిగిన దాడికి నిరసన తెలిపేందుకు అనుమతివ్వక పోవడం విచారకరమన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా అని ప్రశ్నించారు. టీడీపీ అధినేతపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కార్యక్రమంలో గురిటి సూర్యనారాయణ, గాలి క్రిష్ణారావు, టంకాల రవిశంకర్ గుప్తా, మల్లా శ్రీనివాసరావు, టి.ధనుంజయ, ఎస్.మోహనరావు, వద్ది యాదగిరి, పి.ఈశ్వరరావులు ఉన్నారు.

పలువురు నాయకులు హౌస్ అరెస్టు :- చంద్రబాబునాయుడుపై జరిగిన దాడికి నిరసన తెలియజేసేందుకు టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీషా పిలుపునివ్వడంతో కార్యకర్తలు, నాయకులు సమయత్తమయ్యారు. దీనిని గమనించిన పోలీసులు అప్రమత్తమయ్యారు. ముందుగానే స్పందించి పలువురు నాయకులను హౌస్ అరెస్టు చేశారు. రాష్ట్ర టీడీపీ కార్యదర్శి వజ్జ బాబూరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి విఠల్, రాష్ట్ర బి.సి సెల్ కార్యదర్శి లొడగల కామేష్‌యాదవ్, పట్టణాధ్యక్షులు బద్ద నాగరాజు, కార్యదర్శి నవీన్‌లు ఇంటి నుంచి బయటకు రాకుండా పోలీసులు కాపలాకాసారు.

తెరిచిన కళింగధల్ రిజర్వాయరు గేట్లు

ప్రారంభించిన రాష్ట్ర మంత్రి డా.సీదిరి

విశాలాంధ్ర-మందస: రైతులు బాగుంటే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని నమ్మి రైతు సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నది వైసీపీ ప్రభుత్వమని, రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశ పెట్టి ఆదుకుంటుందని రాష్ట్ర మత్స్య, పశుసంవర్ధక శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. శనివారం బుదారిసింగి గ్రామ సమీపంలో ఉన్న కళింగధళ్ రిజర్వాయరు నుంచి దిగువ ప్రాంతానికి సాగునీరు అందించడానికి కొబ్బరికాయ కొట్టి గేట్లు తెరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళింగధళ్ రిజర్వాయరు నీరు ద్వారా దిగువ ప్రాంత రైతులు ఉబాలు వేసుకునేందుకు ఉపయోగపడుతుందని, రైతులను ఆదుకోవడానికి ముఖ్యమంత్రి జగన్మోహన రెడ్డి రైతు భరోసా కేంద్రాల ద్వారా పూర్తిస్థాయి లబ్ది చేకూరుస్తున్నారని అన్నారు. నాణ్యమైన ఎరువులు, విత్తనాలు అందిస్తున్నారని, రైతు వ్యవసాయానికి సాగునీరు అందించే క్రమంలో రిజర్వాయర్లు మరమ్మతులు కూడా చేపట్టామని అన్నారు. నియోజకవర్గంలో మరి కొన్ని రిజర్వాయర్లు మరమ్మతులు చేసుకోగలిగితే వందలాది ఎకరాలకు నీరు అందించే అవకాశముంటుందని అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వలన ఇప్పటికీ రైతుకు శాపంగా మారిందని, వైసీపీ ప్రభుత్వం దివంగత నేత వైఎస్ ఆశయ సాధన కోసం పని చేస్తుందని గుర్తు చేశారు. రైతులను రాజుగా చూడాలనేది వైఎస్ కల అని, ఆయన కలలు నెరవేర్చడానికి రాష్ట్రంలో రైతు భరోసా పథకం అందులో ఒకటని అన్నారు. రిజర్వాయర్ల ద్వారా నీటి నిల్వలు పెద్ద ఎత్తున చేయగలిగితే రైతుకు మరింత ఉపయోగకరంగా ఉంటుందన్నారు. దీని ద్వారా రైతులు సమృద్ధిగా పంటలు పండించుకోవచ్చని అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి డొక్కరి దానయ్య, సర్పంచ్ సురేష్‌పాణి గ్రాహి, జెడ్పిటిసి ప్రతినిధి బాలక్రిష్ణ, సచివాలయం కన్వీనరు చింతాడ గణపతి, పట్టణాధ్యక్షులు జగన్, లోకనాధంతో పాటు రైతులు పాల్గొన్నారు.

8 నుండి దివ్యాంగులు, వయోవృద్ధులకు గుర్తింపు శిబిరాలు

విశాలాంధ్ర-నరసన్నపేట: శ్రీకాకుళం జిల్లాలో విభిన్న ప్రతిభావంతులు (దివ్యాంగులు), వయోవృద్ధులకు జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్‌కు చెందిన ఆలిమ్ కోసంస్థ సహకారంతో సహాయ ఉపకరణములు అందయటం జరుగుతుందని ఎంపిడివో, బి.మధుసూధనరావు అన్నారు. శనివారం స్థానిక ఎంపిడివో కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ శారీరక వైకల్యం కలవారికి మూడు చక్రాల సైకిల్, రెండు చక్రముల తోపుడు కుర్చీ(వీల్ చైర్) చంక కర్రలు, చేతి కర్రలు, కాలిఫర్స్, కృత్రిమ అవయవాలు, అంధులకు, బధిరులకు సంబంధిత పరికరాలు మంజూరు చేస్తారని తెలిపారు. అంతేకాకుండా వయోవృద్ధులకు రాష్ట్రీయ వయో శ్రేష్ఠ యోజన పథకం క్రింద వృద్ధులకు చేతి కర్రలు, వీల్‌చైర్లు చెవి వెకున ధరించే వినికిడి యంత్రం, కృత్రిమ దంతాలు, కంటి అద్దాలు అందచేస్తారని, అలాగే ఆర్.టి.సి బస్ పాసులు జారీ చేస్తారని, వసతి గృహంలో, ప్రత్యేక పాఠశాలలో ప్రవేశం కొరకు దివ్యాంగుల గుర్తింపు, నిరుద్యోగ యువతకు ఉపాధి శిక్షణ (యూత్ ఫర్ జాబ్స్) అందిస్తారని అన్నారు. ఈ సందర్భంగా శిబిరాలు 8వ తేదీ నుండి ఉదయం 10గంటల నుండి సాయంత్రం 4గంటల వరకూ నిర్వహిస్తారని తెలిపారు. 8వ తేదీన శ్రీకాకుళం నియోజకవర్గంలో శ్రీకాకుళం, గార, నరసన్నపేట, పోలాకి, జలుమూరు, సారవకోట మండలాలకు చెందిన దివ్యాంగులకు, వయో వృద్ధులకు అంబేద్కర్ ఆడిటోరియం, శ్రీకాకుళంలో శిబిరం నిర్వహిస్తారని అన్నారు. 9వ తేదీన ఆమదాలవలస, సరుబుజ్జిలి, బూర్జ, పొందూరు, ఎచ్చెర్ల, జి.సిగడాం, లావేరు, రణస్థలం మండలాలకు సంబంధించి, వ్యవసాయ మార్కెట్ కమిటీ, ఆమదాలవలసలో శిబిరం నిర్వహిస్తారని తెలిపారు. 10వ తేదీన పాతపట్నం, మెళియాపుట్టి, ఎల్.ఎన్.పేట, కొత్తూరు, హిరమండలం, టెక్కలి, నందిగాం, సంతబొమ్మాళి, కోటబొమ్మాళి మండలాలకు సంబంధించి, పాతపట్నం, వ్యవసాయ మార్కెట్ కమిటీలో శిబిరం నిర్వహిస్తారని, 11వ తేదీన ఇఛ్ఛాపురం, కంచిలి, కవిటి, సొంపేట, పలాస, మందస, వజ్రపుకొత్తూరు మండలాలకు సంబంధించి, పలాసలోని మండల పరిషత్ కార్యాలయంలో శిబిరం నిర్వహిస్తారన్నారు.

గడప గడపకు మన ప్రభుత్వం పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

- ప్రతి గ్రామంలోనూ మౌలిక వసతుల కల్పనకు కృషి
- శాసనసభాపతి తమ్మినేని సీతారాం

విశాలాంధ్ర-ఆముదాలవలస : ఆమదలవలస నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి కనీస మౌలిక వసతుల కల్పనకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు ఏపీ శాసన సభాపతి తమ్మినేని సీతారాం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సచివాలయం పరిధిలో కనీస వసతుల కల్పనకు కట్టుబడి ఉందని స్పష్టం చేస్తారు.నియోజకవర్గ పరిధిలో నాలు గు మండలాలు, మున్సిపాలిటీ అధికారులతో గ్రామాల అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా పలు సచివాలయాల పరిధిలో చేపట్టిన పనులను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.గత నాలుగేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాహిత కార్య క్రమాలు అర్హులైన వారికి చేరాయో లేదో తెలుసుకునేందుకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి అంకురార్పణ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజానీకానికి వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆముదాలవలస నియోజవర్గం పరిధిలో 87 సచివాలయాలలో 52 సచివాలయాల పరిధిలలో గల గ్రామాల్లో,వార్డుల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఆముదాలవలస మండలంలో 10 సచివాలయాలు, మున్సిపాలిటీ పరిధిలో 11 సచివాలయాలు పొందూరు మండలంలో 14 సచి వాలయాలు, సరుబుజ్జిలి మండలంలో 8 సచివాలయాలు,బూర్జ మండలంలో 9 సచివాలయాల పరిధిలో ఇప్పటివరకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో తాను స్వయంగా పాల్గొన్నట్లు సభాపతి వివరించారు. తాను పాల్గొన్న కార్యక్రమాల్లో భాగంగా పలు వినతులను ఆయా గ్రామాల పరిధిలో ప్రజానీకం అందజేశారన్నారు. వాటి పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టేలా చొరవ తీసుకోవాలని అధికారులను కోరినట్లు తెలిపారు.కనీస వసతుల కల్పనకు ప్రతి సచివాలయానికి రాష్ట్ర ప్రభుత్వం 20 లక్షలు రూపాయలు కేటాయించినట్లు గుర్తు చేశారు. అవసరం అయ్యేచోట చేపట్టే పనులకు ఈనిధులను వినియోగించాలని నిర్దేశించడం జరిగిందన్నారు. ఆమేరకు కొన్ని సచివాలయాలు పరిధిలో ప్రతిపాదనల మేరకు పను లు చేపట్టడం జరిగిందన్నారు. ఇప్పటివరకు వాటిలో ఎన్ని పూర్తయ్యాయో,ఎన్ని కొనసా గుతున్నయో అధికారులను అడిగి తెలుసు కున్నారు. కొనసాగుతున్న పనులపై పూర్తిస్థాయిలో పర్యవేక్షణ సాగించాలన్నారు. వాటిని వీలున్నంత వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. మిగిలిన సచివాలయాల పరిధిలోనూ అవసరమయ్యే పనులను గుర్తించాలన్నారు. వాటికి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ ఈ ఈ బయ్యన్నయుడు, మున్సిపల్ కమిషనర్ సుధాకర్ ఎఇ అప్పలనాయుడు నాలుగు మండలాల ఎంపీడీవోలు, ఎంపీపీ ప్రతి నిధిలు,జడ్పీటీసీలు, అల్లం శెట్టి ఉమామ హేశ్వరరావు మండల పార్టీ అధ్యక్షులు వైఎస్ఆర్ పార్టీ సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు, నాలుగు మండలాలు, మున్సిపాలిటీకి సంబంధించిన పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, ఎలక్ట్రికల్, ఏ ఈ లు పాల్గొన్నారు.

లక్ష సంతకాల సేకరణతోనే కిడ్నీ సమస్య పరిష్కారం

జనసేన పార్టీ ఇన్‌చార్జ్ దాసరిరాజు

విశాలాంధ్ర-కవిటి: లక్ష సంతకాల సేకరణ తోనే కిడ్నీ వ్యాధి సమస్య పరిష్కారం దిశగా జనసేన పార్టీ అడుగులు వేస్తుందని జనసేన పార్టీ ఇన్‌చార్జ్ దాసరి రాజు అభిప్రాయపడ్డారు. ఈమేరకు శనివారం మండల కేంద్రమైన కవిటిలో ఇచ్ఛాపురం జనసేన పార్టీ ఇన్‌చార్జ్ దాసరాజు ఆధ్వర్యంలో ఉద్దానం కిడ్నీ సమస్య శాశ్విత పరిష్కారం కోసం జరుగుతున్న లక్ష సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముందుగా చింతామణి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం జనసేన నాయకులు, జనసైనికులు కవిటి, కె,కొత్తూరు గ్రామాలలో ప్రతి ఇంటికి,షాపులకి వెళ్లి కిడ్నీ సమస్య తీవ్రతను వివరించి లక్ష సంతక సేకరణ ముఖ్య ఉద్దేశ్యం ను ప్రజలకు తెలియజేస్తూ వారి వద్ద నుండి సంతకాలు సేకరించారు.ఈ సందర్భంగా శనివారం సుమారు 2వేలు సంతకాలు సేకరించారు.ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర మత్స్యకార వికాస విభాగ కార్యదర్శి నాగుల హరి బెహరా,రోకళ్ళ భాస్కర్, అంగ సురేష్, ప్రోగ్రాం కమిటీ సభ్యులు దుగాన దివాకర్, రామకృష్ణ, ప్రవీణ్ బెహరా, రాజశేఖర్, ఈశ్వర్, ధనుంజయం, హేమాచలపతి, డి.రాజు, సతీష్, ఇ.రాజు, జగదీష్, నవీన్, చలపతి, బి.ప్రవీణ్, గిరి బెహరా, మురళి, రాజు, దేవ, మోహన్, సంతోష్, వాసు దేవ్, తడక రాజు, వరశురామ్, త్రినాథ్, పండు, గబ్బర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

సూర్యనారాయణస్వామిని దర్శించుకున్న తిరుపాల్ రెడ్డి

విశాలాంధ్ర-అరసవల్లి: ప్రత్యక్షదైవం ఆరోగ్య ప్రదాత శ్రీ సూర్యనారాయణ స్వామి వారిని శనివారం ఉదయం వ్యవసాయ శాఖ సలహాదారు విరంగరెడ్డి తిరుపాల్ రెడ్డి దేవాలయంనకు విచ్చేసి శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు తదుపరి ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వదించారు. వారికి శ్రీ స్వామి వారి జ్ఞాపికను ఆలయ సీనియర్ అసిస్టెంట్ కృష్ణమాచార్యులు అందజేశారు. ఈయన వెంట శ్రీకాకుళం మాజీ డిసిసిబి చైర్మన్ డోల జగన్ ఉన్నారు.

యాభై ఎకరాల్లో (కాంపాక్ట్ బ్లాక్) లైన్ షోయింగ్

విశాలాంధ్ర-ఆమదాలవలస : మండలం ప్రకృతి వ్యవసాయ విభాగంలో భాగంగా సిబ్బంది క్షేత్రస్థాయిలో రైతులతో చాలా ఉత్సాహంతో లైన్ షోయింగ్ విధానంలో వరి నాట్లు వేయిస్తున్నారని, ఈ గ్రామంలో ని మహిళా కూలీలు ప్రకృతి వ్యవసాయానికి చాలా సహకారాన్ని అందిస్తున్నారని ప్రకృతి వ్యవసాయాధికారి డి.పి.యమ్ రేవతి అన్నారు. సందర్భంగా యూనిట్ ఇన్చార్జి నక్క చిరంజీవి మాట్లాడుతూ చేపేనపేట గ్రామంలో ఒకే దగ్గర యాభై ఎకరాల విస్తీర్ణంలో లైన్ షోయింగ్ పద్ధతి చేయించామని అన్నారు. అదేవిధంగా ఈ గ్రామంలో దాదాపుగా వరి సాగయ్యే విస్తీర్ణం లైన్ షోయింగ్ పద్ధతిలోనే చేస్తున్నామని తెలిపారు. రైతులు వరుస క్రమంలో నాట్లు వేసుకునే విధానాన్ని చూసి చాలా సంతోషంతో మాకు ప్రకృతి వ్యవసాయంలో ఈ లైన్ షోయింగ్ విధానం మంచి దిగుబడులు వస్తాయని హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పాడి రైతులు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు : పాడి రైతులు వారు పెంచుకున్న పశువుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అక్కుపల్లి పశువైద్యాధికారి గుంట దేవేంద్రరావు అన్నారు. శనివారం బైపల్లి గ్రామంలో 140 పాడి పశువులకు ముద్దచర్మ వ్యాధి నిరోధక టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం పశువులకు సీజనల్ వ్యాధులు సోకే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, వాటి పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పశువులకు ఎటువంటి రోగ లక్షణాలు కనిపిస్తే వెంటనే తమను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి విద్యాసాగర్, మెట్టూరు పశుసహాయకులు పృధ్వీరాజ్‌లతోపాటు ఎ.దుర్యోధనలు పాల్గొన్నారు.

పోలీసు యాక్ట్ 30 అమలు

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా శ్రీకాకుళం సబ్ డివిజన్ పరిధిలో ఈనెల 2వ తేదీ నుంచి నుండి 01.09.2023 వరకు 30 పోలీస్ యాక్టు అమల్లో ఉన్నందున్న ప్రజా సంఘాలు, యూనియన్లు, రాజకీయ పార్టీలు, సభలు, సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు పోలీస్ అధికారులు అనుమతి లేనిదే నిర్వహించరాదని, నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించినవారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని శ్రీకాకుళం పట్టణ డిఎస్పీ వై.శృతి ఒక ప్రకటనలో తెలియజేశారు.

పంట కోత ప్రయోగంపై శిక్షణ తరగతులు

విశాలాంధ్ర-జలుమూరు : పంట కోత ప్రయోగాలు పై ఒక రోజు శిక్షణా కార్యక్రమం శనివారం వ్యవసాయ సహాయకులు కు మరియు గ్రామ రెవెన్యూ ఉద్యోగులకు ఉమ్మడిగా తహసీల్దర్ కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట వ్యవసాయ సహాయ సంచాలకులు కె. రవీంద్ర భారతి. ఏఎస్‌వో పి.కృష్ణమ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం-జయపూర్ బస్సు పునరుద్ధరణకు హామీ

విశాలాంధ్ర-పొందూరు : గతంలో శ్రీకాకుళంనుంచిపొందూరు, రామభద్రపురం, సాలూరు మీదుగా జయపూర్ వరకు వెళ్లిన ఎక్స్‌ప్రెస్ బస్సు సర్వీసును పునరుద్ధరించేందుకు చర్యలు తీసకోగలమని శ్రీకాకుళం ఆర్టీసీ ఒకటో డిపో మేనేజర్ కె.మల్లేశ్వరరావు భరోసా నిచ్చారు. శనివారం తనను కలిసిన రాష్ట్ర బి.జె.పి నాయకుడు కిల్లి శ్రీరామ్మూర్తి సమర్పించిన విజ్ఞాపనపై డిపో మేనేజర్ స్పందించారు. కరోనా వ్యాప్తి చెందినప్పటినుంచి మూడేళ్ళ కిందట ఈ అంతర్ రాష్ట్ర బస్సు సర్వీసును రద్దు చేశారు. అయితే అప్పటి నుంచి ఈ బస్సు తిరగక పోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు లోనవుతున్నట్టు శ్రీరామ్మూర్తి ఆ వినతి పత్రంలో కోరారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్, విజయవాడ ఐ.ఏ. నెం.167/2023 ఇన్ ఎఫ్.ఏ. నెం. 188/2022

బిట్వీన్:
శ్రీ సత్య సాయి ట్రేడర్సు, వీరి తరపున ప్రొప్రయిటరు మరియు ఇంకొకరు - పిటీషనర్సు/అప్పలెంట్సు
మరియు
ప్రగడ మల్లేశ్వరరావు మరియు ఇతరులు - ప్రతివాదులు

ప్రతివాది చిరునామా: ప్రగడ కవిత, భర్త: లేటు అమ్మన్నాయుడు కొర్ని గ్రామం, గారా మండలం, శ్రీకాకుళం జిల్లా-532405

నోటీసు ప్రతివాదికి

పై ఉదహరించిన పిటీషనర్సు రాష్ట్ర వినియోగ దారుల వివాదాల పరిష్కార కమీషను, శ్రీసాయి టవర్సు, అశోక్ నగర్, విజయవాడ నందు దాఖలు చేసిన ఎఫ్.ఏ. నెం. 188/2022 కేసులో మిమ్ములను 5వ ప్రతివాది వారసురాలిగా చేర్చుటకు పిటిషను ఐ.ఏ. నెం.167/2023 దాఖలు చేసియున్నారు. సదరు పిటీషనుకి సంబంధించి ప్రతివాది అయిన మీకు నోటీసులు పంపినప్పటికీ అవి మీరు అందుకోనందున, రాష్ట్ర కమీషను వారు పేపరు పబ్లికేషను ద్వారా నోటీసు జారీ చేయవలసినదిగా ఉ త్తర్వులు వేసియున్నారు. కావున మీరు ది.23-08-2023న ఉ.గం.10.30 ని.ములు పైన ఉదహరించిన రాష్ట్ర వినియోగదారుల పరిష్కార కమీషను, విజయవాడ నందు మీరు గాని, న్యాయవాది ద్వారా గాని, హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలియజేయగలరు లేని యెడల మీ పరోక్షమున విచారణ జరుగును.

వాయిదా తేదీ: 23-08-2023

డి. రవికిరణ్, న్యాయవాది
ఫ్లాటు నెం.టిఎఫ్-2, సూర్య అపార్టుమెంట్సు
రెవెన్యూ కాలనీ, విజయవాడ-10
సెల్ నెం: 9440157690

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్, విజయవాడ ఐ.ఏ. నెం.166/2023 ఇన్ ఎఫ్.ఏ. నెం. 185/2022

బిట్వీన్:
శ్రీ సత్య సాయి ట్రేడర్సు, వీరి తరపున ప్రొప్రయిటరు మరియు ఇంకొకరు - పిటీషనర్సు/అప్పలెంట్సు
మరియు
కొర్ని అప్పయ్య మరియు ఇతరులు - ప్రతివాదులు

నోటీసు ప్రతివాదులకు

1) బడగాల ఉమాదేవి, భర్త: లేటు ప్రకాశరావు కొర్ని గ్రామం, గారామండలం, శ్రీకాకుళం జిల్లా-532405
2) పజ్జా చిన్నమ్ముడు, భర్త: అప్పలనాయుడు కొర్ని గ్రామం, గారా మండలం, శ్రీకాకుళం జిల్లా-532405
3) ఆరంగి అశోక్, తండ్రి: గోవిందరాజులు కొర్ని గ్రామం, గారా మండలం, శ్రీకాకుళం జిల్లా-532405
4) ఎం. రోహిణమ్మ, భర్త: లేటు మల్ల కన్నబాబు కొర్ని గ్రామం, గారా మండలం, శ్రీకాకుళం జిల్లా-532405

పై ఉదహరించిన పిటీషనర్సు రాష్ట్ర వినియోగ దారుల వివాదాల పరిష్కార కమీషను, శ్రీసాయి టవర్సు, అశోక్ నగర్, విజయవాడ నందు దాఖలు చేసిన ఎఫ్.ఏ. నెం.185/2022 కేసులో మిమ్ములను 1వ, 4వ, 9వ మరియు 10వ ప్రతివాదులకు వారసులుగా చేర్చుటకు పిటీషను ఐ.ఏ. నెం.166/2023 దాఖలు చేసియున్నారు. సదరు పిటీషనుకి సంబంధించి ప్రతివాది అయిన మీకు నోటీసులు పంపినప్పటికీ అవి మీరు అందుకోనందున, రాష్ట్ర కమీషను వారు పేపరు పబ్లికేషను ద్వారా నోటీసు జారీ చేయ వలసినదిగా ఉత్తర్వులు వేసియున్నారు. కావున మీరు ది.23-08-2023న ఉ.గం.10.30 ని.ములు పైన ఉదహరించిన రాష్ట్ర వినియోగదారుల పరిష్కార కమీషను, విజయవాడ నందు మీరు గాని, న్యాయవాది ద్వారా గాని, హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలియజేయు గలరు లేని యెడల మీ పరోక్షమున విచారణ జరుగును.

వాయిదా తేదీ: 23-08-2023

డి. రవికిరణ్ న్యాయవాది
ఫ్లాటు నెం.టిఎఫ్-2, సూర్య అపార్టుమెంట్సు
రెవెన్యూ కాలనీ, విజయవాడ-10
సెల్ నెం: 9440157690

జిల్లాలో మళ్లీ వైకాపా జెండా ఎగురేద్దాం : మంత్రి డాక్టర్ సీదిరి

విశాలాంధ్ర-సోంపేట: రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో శ్రీకాకుళం జిల్లా అంతటా 8 నియోజకవర్గాల్లోను విజయం సాధించి వైకాపా జెండా మళ్లీ ఎగురవేద్దామని రాష్ట్ర మత్స్యకార శాఖామంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు, మాజీ మంత్రి, వైకాపా జిల్లా కన్వీనర్ ధర్మాన కృష్ణదాసు ఉద్బోధించారు. సోంపేటలో మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ అధ్యక్షతన శనివారం జరిగిన మత్స్యకారుల సదస్సులో మంత్రి అప్పలరాజు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ ఆధ్వర్యంలో రాష్ట్ర అభివృద్ధికి సరైన నిర్ణయాలు తీసుకుంటున్నారని అన్నారు. రాష్ట్ర అభివృద్ధిని కాంక్షిస్తూ చేపడుతున్న వేల కోట్ల ప్రాజెక్టులు, వేలకోట్ల రూపాయల ఇతరత్రా అభివృద్ధి పనులను అడ్డుకోవడమే పనిగా ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయని అన్నారు. రాష్ట్రంలో వెనుకబడిన మత్స్యకార సామాజికవర్గానికి అనేక ప్రయోజనాలు కల్పించి వారి సంక్షేమానికి బంగారుబాటలు వేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రతి ఒక్కరి హృదయాల్లో చిరస్మరణీయుడని అన్నారు. 14 ఏళ్లు రాజకీయంలో ముఖ్యమంత్రిగా పని చేసి ప్రతిపక్ష నేతగా ప్రస్తుత అభివృద్ధిని జీర్ణించుకోలేక నిరంతరం కుట్రలు, కుతంత్రాలు, కోర్టు కేసులతో కాలం వెళ్లదీస్తున్న చంద్రబాబు వారి భజన బృందాలు ఎన్ని చేసినా జగన్ చేపడుతున్న అభివృద్ధి వద్ద ఏమీ చేయలేరని అన్నారు. ప్రస్తుతం అమలవుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు వైకాపాను మళ్లీ గెలిపిస్తాయని అన్నారు. ముఖ్యమంత్రి జగన్ తొలిసారిగా ముఖ్యమంత్రి అయినప్పటికి దేశం ఆకర్షించే విధంగా తానుఅమలుచేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి రాష్ట్రం ప్రశంసిస్తుందని అన్నారు. ఎన్నడూ లేని విధంగా గడపగడపకు సంక్షేమాన్ని అందించిన ఘనత వైఎస్‌జగన్‌దేనని అన్నారు. విత్తనాల కోసం, ఎరువుల కోసం రోజుల కొద్ది కార్యాలయాల వద్ద ఎండలోను, వానలోను పడిగాపులు కాసిన పరిస్థితులను వైఎస్ జగన్ పూర్తిగా రూపుమాపారని అన్నారు. పండించిన చోటే ధాన్యం విక్రయించుకునేలా రైతులు నివశించే స్వగ్రామానికే విత్తనాలు, ఎరువులు అందజేసేలా చేపడుతున్న ప్రభుత్వ కార్యక్రమాలు ప్రతిపక్షాలకు ఏమాత్రం మింగుడు పడడం లేదని అన్నారు. ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా వచ్చే ఎన్నికల్లో చంద్రబాబునాయుడు మళ్లీ ప్రతిపక్షానికే పరిమితమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎంఎల్‌సి నర్తు రామారావు, ఎంపీపీలు డాక్టర్ నిమ్మన దాసు, పి.దేవదాసురెడ్డి, వివిధ మండలాల వైకాపా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలోపాల్గొన్నారు.

145వ రోజుకు చేరుకున్న 'గడప గడపకు మన ప్రభుత్వం'

చిరునవ్వుల సంబరాల్లో పాల్గొన్న మాజీ డిప్యూటీ సిఎం ధర్మాన

విశాలాంధ్ర-నరసన్నపేట: మాజీ డిప్యూటీ సిఎం, ధర్మాన కృష్ణదాస్ ఆధ్వర్యంలో ప్రారంభమైన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శనివారం నాటికి 145వ రోజుకు చేరుకుంది. ఈసందర్భంగా స్థానిక ఆదివారపు పేట, కలివరపుపేట, గొడగలవీధి, బొంతలవీధి పరిసర ప్రాంతాల్లో జిల్లా వైసిపి అధ్యక్షులు, ధర్మాన కృష్ణదాస్, వైసిపి సిఈసి సభ్యురాలు, ధర్మాన పద్మప్రియ ప్రతీ ఇంటికీ వెళ్ళి, లబ్ధిదారులు ప్రభుత్వం నుండి అందుకుంటున్న సంక్షేమ పథకాల వివరాలు గూర్చి అడిగి తెలుసుకున్నారు. కలివరపుపేట వీధిలో గరిష్టంగా సుమారు రూ.9లక్షలు అందుకున్న లబ్ధిదారులు ఎక్కువగా ఉండటాన్ని గుర్తించి, వారితో కలిసి మాట్లాడారు. గతంలో ఏ ప్రభుత్వ హయాంలో కూడా ఇలాంటి పథకాలు చూడలేదని, ముఖ్యమంత్రి, వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో లక్షలాది రూపాయలు అందుకున్నామని చెప్పటంతో వైసిపి నాయకులు చిరునవ్వుల సంబరాల్లో మునిగి పోయారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయితీ సర్పంచ్, బురల్లి శంకరరావు, వైస్ సర్పంచ్, సాసుపల్లి కృష్ణబాబు, ఎంపిపి, ఆరంగి మురళీధర్, జెడ్పీటిసి, చింతు అన్నపూర్ణ, సుడా చైర్మన్, కోరాడ ఆశాలత, పిఏసియస్ అధ్యక్షులు, పొన్నాన దాలినాయుడు, వైసిపి ప్రతినిధులు, చింతు రామారావు, కెసిహెచ్‌బి.గుప్తా, చీపురు కృష్ణమూర్తి, పొట్నూరు సాయిప్రసాద్, సవర శైలజ, రాజాపు అప్పన్న, సురంగి నర్సింగరావు, బోయిన బాలకృష్ణ, దండి జయప్రకాష్, వట్టి గణేష్‌కుమార్, ముద్దాడ అప్పలనాయుడు, ఈగల వేణుగోపాలయాదవ్, ఎంపిడివో, బి.మధుసూధనరావు, పంచాయితీ కార్యదర్శి, పాలకొండ తాతబాబు పాల్గొన్నారు.

ఎం.డి.యు ఆపరేటర్ల సమస్యలు పరిష్కారం చేయాలి

విశాలాంధ్ర-నరసన్నపేట : గత మూడు సంవత్సరాల నుండి రేషన్ లబ్ధిదారులకు అందచేస్తున్న నిత్యావసర వస్తువుల పంపిణీలో పలు సమస్యలు ఎదుర్కొంటున్నామని, మా సమస్యల పరిష్కారం చేయాలని ఎం.డి.యు ఆపరేటర్ల ప్రతినిధులు అన్నారు. శనివారం ఈ విషయమై ఎండియు ఆపరేటర్లు తహశీల్దార్, సింహాచలంకు వినతిపత్రాన్ని అందచేశారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఈపోపిఎస్ మిషన్‌కి సర్వర్ సరిగా రావటంలేదని, దీనితో రెండు, మూడు సార్లు వేలిముద్ర వేయాల్సివస్తుందని అన్నారు. అలాగే గత జూలై నుండి ఒక్కో కార్డుదారునికి బియ్యం, పంచదార ఇచ్చేందుకు రెండు సార్లు వేలిముద్రలు పెట్టి బిల్ చేస్తున్నామని, దీనిని అర్ధం చేసుకోలేని లబ్ధిదారులు మాపై దురుసుగా ప్రవర్తిస్తున్నారని తెలిపారు. ఒక్కో ఎండియు ఆపరేటర్లకు 1500-2000కార్డులు కేటాయించటంతో నిత్యవసర సరుకులు పంపిణీ చేయటానికి 15రోజులు పడుతోందని, పెట్రోల్, కూలీ ఖర్చులకు సుమారు రూ.12,500ఖర్చు అవుతుందని, మాకు మిగిలేది రూ.5,500 మాత్రమేనని, దీనితో కుటుంబ పోషణ భారమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పైన పేర్కొన్న సమస్యలు రెవెన్యూ అధికారులు పరిష్కారం చేయాలని, లేనియెడల మా విధులకు రాజీనామా చేయాల్సి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎండియు ఆపరేటర్లు, బుద్దల బాలకృష్ణ, దేవళ్ళ రాజశేఖర్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

పాడి పశువుల్లో లంపి స్కిన్ వ్యాధి ప్రమాదకరం : పశువైద్యాధికారి దువ్వాడ శ్రీకాంత్

విశాలాంధ్ర-పలాస : లంపీ స్కిన్ వ్యాధిపై పాడి రైతులు అప్రమత్తత కలిగి ఉండాలని, ఇది పశువుల మధ్య వేగంగా వ్యాప్తి చెందే లక్షణం కలిగి ఉండి రైతులకు ఆర్థికంగా నష్టం కలిగించే అతిముఖ్యమైన వైరల్ వ్యాధని మందస, హరిపురం పశువైద్యాధికారులు దువ్వాడ శ్రీకాంత్, కిల్లి ఉమాభారతి అన్నారు. శనివారం వారు మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాధి ప్రధానంగా ఆవు జాతి పశువుల్లో కనిపిస్తుందని, అన్ని వయస్సు పశువులకు ఈ వ్యాధి సోకుతుందన్నారు. ఈవ్యాధి ముఖ్యంగా వేడి, తేమతో కూడిన వాతావరణం ఉన్న నెలలో పశువులకు ఆశ్రయించే కీటకాలతో ఎక్కువగా వ్యాప్తి చెందుతుందన్నారు. వ్యాధి సోకిన పశువులు తీవ్ర జ్వరంతో బాధ పడుతూ, కళ్ళు ముక్కు నుంచి స్రవాలు కారుతూ ఉంటాయని, కొన్ని పశువుల్లో నోటి నుంచి చొంగ కూడా కారుతూ ఉంటుందన్నారు. ఈ వ్యాధి తీవ్రంగా ఉన్న పశువుల్లో శరీరం అంతటా నొప్పితో కూడిన కడతలు, బొడిసెలు ఏర్పడతా యని తెలిపారు. చర్మం బిగుదుగా ఉండే ప్రాంతాలైన కాళ్ళ తోక వంటి ప్రదేశాల్లో రెండు మూడు కడతలు కలిసి ఒక పెద్ద పొరవలే చర్మం ఊడిపోయి పెద్దపెద్ద గాయాలు ఏర్పడి పశువులు తీవ్ర ఇబ్బంది పడతాయన్నారు. ఈ వ్యాధి సోకిన పశువుల్లో పాల దిగుబడి గణనీయంగా తగ్గడంతో పాటు కొన్నిసార్లు మరణాలు కూడా సంభవిస్తా యని తెలిపారు. ఈవ్యాధి నివారణకు మండలంలో 13,200 డోసుల లంపి స్కిన్ వ్యాక్సిన్ అందుబాటులో ఉందన్నారు. ఈ నెల 31వ తేదీ వరకు రైతు భరోసా కేంద్రాల సిబ్బందిచే ఈ వ్యాధి నిరోదక టీకాలను ఉచితంగా వేయబోతున్నామని తెలిపారు. పాడి రైతులు ఈ ముద్ద చర్మవ్యాధిపై అప్రమత్తంగా ఉండి, వ్యాధి రాకుండా ముందు జాగ్రత్తగా టీకాలను తమ పశువులకు సూచించారు.

జీడి మద్దతు ధరకై లక్ష సంతకాలు సేకరణ

విశాలాంధ్ర-పలాస: జీడి పంటకు మద్దతు ధర ప్రకటించి ప్రభుత్వమే రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలని కోరుతూ శనివారం ప్రారంభించిన లక్ష సంతకాల సేకరణలో భాగంగా ప్రముఖ ప్రజావైద్యులు తెప్పల ఆనంద్ మొదటి సంతకం పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్దతు ధరకై గత కొన్నాళ్లుగా జీడి రైతులు చేస్తున్న పోరాటానికి మద్దతుగా అందరు సంతకాలు చేసి ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డికి తీసుకువెళ్లే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జీడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించడమంటే ఈ ప్రాంతం అభివృద్ధి చెందడమేనని, జీడి పంటకు గిట్టుబాటు ధర ఇవ్వడం ద్వారా రైతులు జీడి విస్తారంగా పండిస్తారని స్పష్టం చేశారు. దీనివలన జీడి పరిశ్రమలు అభివృద్ధితో పాటు వాటిపై ఆధారపడిన వేలాదిమంది కార్మికులు ఉపాధి పొందుతారని, ఈ ప్రాంతాభివృద్ధికి దోహదపడుతుందన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని జీడి పంటకు మద్దతు ధర ప్రకటించి కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏపి రైతు సంఘం ఉపాధ్యక్షులు కె.మోహనరావు, జిల్లా కన్వీనరు తెప్పల అజయ్‌కుమార్‌లు మాట్లాడుతూ జీడి పంటకు గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు తీవ్ర దోపిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2019లో 80కేజీల జీడిపిక్కల బస్తా 14వేలుంటే నేడు 7వేల రూపాయలకు పడిపోయిందని, దీనికి కారణం ఎవరని ప్రశ్నించారు. జీడి పప్పు ధర పెరుగుతుంటే పిక్కల ధర పడిపోతుందని విచారం వ్యక్తం చేశారు. 80కేజీల బస్తా 16వేల రూపాయలు ధర ప్రకటించాలని, కేరళ తరహాలో జీడి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జీడి రైతులు చేపట్టిన సంతకాల సేకరణ ఉద్యమంలో రైతులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అంబటి రామక్రిష్ణ, కె.సింహాచలం, తెప్పల రాజు, కె.వినోద్‌కుమార్, బి.సాయమ్మ, టి.ఈశ్వరి, కె.హేమారావుచౌదరి, తవిటయ్య, బాలాజీ, భాస్కరరావులు పాల్గొన్నారు.

ఉద్యాన పంటల వైపు దృష్టి సారించాలి : ఎమ్మెల్యే రెడ్డి శాంతి



విశాలాంధ్ర-మెళియాపుట్టి: రైతులు ఉద్యాన పంటల వైపుకు దృష్టి సారించాలని తెలియజేస్తూనే దాని ద్వారా తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ ప్రతిఫలాన్ని పొందే అవకాశం ఉందని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండలంలోగల చిన్నాసున్నపురం గ్రామంలో శనివారం నాడు నిర్వహించిన మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతును రాజు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ఆయిల్ పామ్ సాగువలన రైతులు ఎక్కువ ప్రయోజనం పొంద వచ్చునన్నారు. ఉద్యాన వనశాఖధికారి శంకర్ దాస్ మాట్లాడుతూ ఎకరాకు 57 మొక్కల వరకు నాటుకోవాలని మొక్కల మధ్య దూరం 9 మీటర్లు ఉండే విధంగా చూసుకోవాలని, త్రికోణ ఆకృతిలో మొక్కలు నాటాలని రైతులకు సూచించారు. ఈ పంట సాగుచేసే రైతులు కచ్చితంగా డ్రిప్ ఇరిగేషన్ ద్వారా మొక్కకు నీరు అందించవలసి ఉంటుందన్నారు. పామ్ ఆయిల్ పంటలో అంతర్భాగంగా మిర్చి, పొగాకు, అల్లం, నాసా, చెరుకు, పసుపు వంటి పంటలను పండించుకొని రైతులు ఆదాయాన్ని తీసుకువచ్చున్నారు. ఉద్యాన శాఖ తరపున నాటిన నుండి నాలుగు సంవత్సరాలు పాటు రైతుకు ఆర్థిక సహాయం చేయడం జరుగుతుందని, ఒక హెక్టార్కు 28866 రూపాయలు వరకు ఆర్థిక సహాయం చేయడం జరుగుతుందన్నారు. డ్రిప్పు వేసుకునే రైతులకు 90% రాయితీపై డ్రిప్ పరికరాలు ఇవ్వడం జరుగుతుందని, ఆసక్తి గల రైతులు మీ దగ్గరలో ఉండే ఆర్.బి.కెలను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు ఎంపీపీ ప్రతినిధి ఉదయ్ కుమార్, జడ్పీటీసి గూడ ఎండయ్య, ఎంపీడీవో చంద్రకుమారి, మండల వ్యవసాయధికారి దానకర్ణుడు, స్థానిక సర్పంచ్ ఆదిలక్ష్మి, శ్రీనివాస పామాయిల్ కంపెనీ మేనేజర్ వీరబాబు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ సహాయకులు దుక్క శరత్ కుమార్ రెడ్డి, షణ్ముఖరావు, వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి అండగా కలివరపు సూర్యప్రకాష్



విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: స్థానిక గూనపాలెంలో ఇటీవలే జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన పట్నాన చంద్రశేఖర్ కుటుంబానికి అండగా శ్రీకాకుళానికి చెందిన స్మాల్ సర్వీస్ టు సొసైటీ అధ్యక్షులు కలివరపు. సూర్యప్రకాష్ నిలిచారు. పలు పత్రికలలో ప్రచురితమైన వరుస కథనాలకి స్పందించిన కలివరపు. సూర్య ప్రకాష్ తక్షణ సాయం కింద 25 కేజీల బియ్యంతోపాటు, రెండు నెలలకు సరిపడే నిత్యవసర సరుకులు, ఇద్దరి పిల్లలకు స్నాక్స్, ఒక ఎలక్ట్రికల్ రైస్ కుక్కర్ను శనివారం కుటుంబ సభ్యులకు అందించి మాట్లాడుతూ తక్షణ సాయం కింద శనివారం నిత్యవసర సరుకులు అందించామని, ముందు మరికొంత ధనసాయం చేస్తామన్నారు. ఒక నిరుపేద, అలాగే సర్వం కోల్పోయిన కుటుంబ కథనాలని వార్తా పత్రికల ద్వారా తెలియజేసిన ప్రతీ జర్నలిస్టులకు అభినందనలు తెలిపారు. దాతలు సానుకూలంగా స్పందించి ఈ కుటుంబానికి అండగా నిలవాలని ఒక జర్నలిస్ట్ ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులు, సిక్కోలు స్వచ్ఛంద సేవ సమితి సభ్యులు పొడుగు. చరణ్ పాల్గొన్నారు.

ప్రతి రైతు ఈ-క్రాప్ నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర-సోంపేట : ప్రస్తుత ఖరీఫ్‌లో ప్రతి రైతు ఈ క్రాప్ నమోదు చేసుకోవాలని సోంపేట వ్యవసాయ సహాయ సంచాలకులు కె.జగన్మోహన్‌రావు అన్నారు. ఈ-క్రాప్ నమోదుపై శనివారం సోంపేటలో రైతు భరోసా కేంద్రాల సహాయకులతో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఈ-క్రాప్ వలన రైతులకు అనేక లాభాలు ఉన్నాయని, అటువంటి ప్రయోజనాలు సద్వినియోగం కావాలంటే తప్పనిసరిగా ఈ-క్రాప్ నమోదు చేసుకోవాలని సూచించారు. రైతుల యొక్క సమాచారాన్ని రైతుభరోసా కేంద్రాలు నమోదు చేసి వారికి ప్రయోజనాలు కలిగేలా చూడాలని అన్నారు. టెక్కలి మండలం వ్యవసాయ సహాయకులు ఎల్.యమున మాట్లాడుతూ ఈ ఏడాది ప్రతి సర్వే నెంబరు జియో ఫెన్సింగ్ ఆధారంగా పంట నమోదు చేపడతారన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారులు నర్సింహమూర్తి, ధనుంజయ, భార్గవి పాల్గొన్నారు.

సంపూర్ణ పోషణ పిల్లలకు, తల్లులకు సంజీవిని

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన డాక్టర్ వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ పిల్లలకు, తల్లులకు సంజీవని మండలం చిన్నసాన పంచాయతీ సర్పంచ్ బోనేల పావని అన్నారు. అమె శనివారం వైఎస్సార్‌సీపీ సినాయర్ నాయకుడు బోనేల ఎల్లయ్యతో కలిసి గర్భిణీలకు, చిన్నపిల్లల తల్లులకు వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ పథకం కింద (టేక్‌హోమ్) పౌష్టికాహారం కిట్లును అందజేశారు. ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ ఈ పథకం చంటిపిల్లలకు, తల్లులకు, గర్భిణీలకు సంజీవని లాంటిదని అభివర్ణించారు. బిడ్డకు జన్మనిచ్చిన తల్లికి, జన్మించిన బిడ్డకు పౌష్టికాహారం అందించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు వివరించారు. అనంతరం వీరు అంగన్వాడీలతో కలిసి గర్భిణీలు, బాలింతలు ఇంటికి వెళ్ళి 10 రకాలతో కూడిన పౌష్టికాహార వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మోడి బోయిన నారాయణరావు, సింగారు నారాయణరావు, సచివాలయ కానిస్టేబుల్, అంగన్వాడీ సహాయకులు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

లంపీ వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరి : పశువైద్యాధికారి

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : వర్షాకాలంలో పశువులకు సోకే లంపీ వ్యాధి పశువులకు సోకకుండా వ్యాధినివారణ టీకాలు తప్పని సరిగా వేయించాలని కోటబొమ్మాళి పశువైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్‌కుమార్ అన్నారు. ఆయన శనివారం మండలంలో రామయ్యపేట గ్రామాలలో 131 పశువులకు ఉచితంగా లంపీ వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈ టీకాలు 4 మసాలు వయసు పైబడిన దూడలు నుండి అన్ని వయస్సుల వాటికి వేసుకోవచ్చునని, అలాగే చూడితోనున్న పశువులకు కూడా వేసుకోవచ్చునన్నారు. ఈ వ్యాధి పై ప్రజలు అప్రమత్తంగా ఉండి వ్యాధి నివారణ టీకాలు వేయించుకోవాలని, ఇవి వేయటం వలన పశువులలో వచ్చే ముద్ద చర్మ వ్యాధి రాకుండా కాపాడుకోవచ్చునన్నారు. ఈ టీకాలతోపాటు నట్టల నివారణ మందులు కూడా క్రమ పద్ధతిలో వేయటం వలన రోగ నిరోధక శక్తి పెరిగి ఈ వ్యాధి బారిన పడకుండా కాపాడవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది నారాయణరావు, గ్రామ పెద్దలు, పాడి రైతులు పాల్గొన్నారు.

'మహాశక్తి'తో మహిళా అభివృద్ధి సాధ్యం : మాజీ జెడ్పీటిసి సుగుణ

విశాలాంధ్ర-నరసన్నపేట : మహానాడు వేదికగా టిడిపి జాతీయ అధ్యక్షులు, చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రారంభించిన మహాశక్తి పథకం ద్వారా రాష్ట్ర మహిళల అభివృద్ధి సాధ్యమని మాజీ జెడ్పీటిసి, మాజీ ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి సతీమణి, బగ్గు సుగుణ అన్నారు. శుక్రవారం రాత్రి పట్టణంలో వీరన్నాయుడు కాలనీ, కళాసీలకాలనీ, శివనగర్‌కాలనీల్లో మహాశక్తి కార్యక్రమంలో ఆమె టిడిపి మహిళలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ సంతోషిమాతా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆమె మాట్లాడుతూ మహాశక్తి పేరుతో ఇచ్చే పథకాలను వివరించారు. తల్లికి వందనం, ఆడబిడ్డ నిధి, దీపం పథకం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఉచిత ఆర్టీసి ప్రయాణం తదితర పథకాలకు చెందిన కరపత్రాలను ఇంటింటికీ వెళ్ళి మహిళలకు అందచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి, టిడిపి మహిళ ప్రతినిధులు, బలగ భారతి, ఊణ్ణ రాజేశ్వరి, బత్తాల సంతోషి, గుణుపురం రామలక్ష్మి, గురుగుబిల్లి ఝాన్సీ, బోర యశోద, లబ్బ ధనలక్ష్మి, పుచ్చల కల్పన, పార్టీ ప్రతినిధులు, గొద్దు చిట్టిబాబు, కింజరాపు రామారావు, బెవర రాము, బోయిన ఆనందరావు, జామి వెంకటరావు, పీస కృష్ణ, బోయిన సతీష్, సరిపల్లి మధు, కోరాడ రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ లైన్‌మెన్ సేవలు మరువలేనివి : సర్పంచ్ గూడ గిరిజ

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు : మండలం గరుడభద్ర గ్రామ సచివాలయంలో జూనియర్ విద్యుత్ లైన్‌మెన్‌గా బాధ్యతలు నిర్వహించిన ఎ.శ్రీనివాస్ సేవలు మరువలేనివని గ్రామ సర్పంచ్ గూడ గిరిజ ఈశ్వరరావు అన్నారు. బదిలీపై నరసన్నపేట వెళ్తున్న శ్రీనివాసరావును శనివారం సచివాలయం ఆవరణలో ఉద్యోగులు, గ్రామస్తులు, వాలంటీర్లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీనివాసరావు విధి నిర్వహణలో అంకిత భావంతో పని చేసే వ్యక్తి అని, తమ విధిని బాధ్యతగా భావించి చాలా కష్టమని, ఎక్కడ విద్యుత్ అసౌకర్యం ఏర్పడిన వెంటనే దానిని పరిష్కారించేవారని అన్నారు. ఇలాంటి వ్యక్తి బదిలీపై వెళ్తుంటే తమ కుటుంబ సభ్యులు దూరమైనట్లుగా బాధగా ఉందన్నారు. ఉద్యోగస్తులకు బదిలీలు సహజమని, ఏ ప్రాంతానికి వెళ్లి మంచి పేరు సంపాధించుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమం రాజాం సర్పంచ్ పిట్ట గీతారాణి, ఎంపిటిసి పిట్ట సుగుణ, సచివాలయం కన్వీనరు ఎ.దానేష్, వై.ఆనందరావు, ఉపసర్పంచ్ ఎం.పార్వతీ, తారకేశ్వరరావు, మురళీ, చందు, డిడివో మణికంఠ, ఆర్.విజయలక్ష్మీ, జోగారావు, పంచాయితీ కార్యదర్శులు మోహన్, కళ్యాణి, విఆర్వో గీతాంజలి, శ్రీకర్, స్వాతి, ఊర్వశి, అవినాష్, ఐ.శ్రీకాంత్, సర్వేయరు వెంకటేష్‌లు పాల్గొన్నారు.

గర్భిణీల ఆరోగ్యానికి సంపూర్ణ పోషణ కిట్లు పంపిణీ : సర్పంచ్ భద్రాచలం

విశాలాంధ్ర-కవిటి : గర్భిణీల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అందజేస్తున్న సంపూర్ణ పోషణ కిట్లు పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించామని సర్పంచ్ దూగాన భద్రాచలం తెలిపారు. ఈమేరకు దూగానవుట్టుగ పంచాయతీ పరిధిలోగల అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలు, బాలింతల కోసం టేక్ హోమ్ రేషన్ కిట్లు పంపిణీ కార్యక్రమం సర్పంచ్ దూగాన భద్రాచలం చేతుల మీదుగా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన భావితరాల కోసం వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ ప్లస్ కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త దూగాన హేమలత,గ్రామస్తులు బి ఢిల్లీ రావు, హేమారావు,రాజారావు, తులసీదాస్ తదితరులు పాల్గొన్నారు.

సమాచారాన్ని పూర్తిస్థాయిలో అందించాలి : మండల ప్రత్యేకాధికారి



విశాలాంధ్ర-మెళియాపుట్టి : ప్రతి స్పందన దరఖాస్తుపై సమగ్ర సమాచారాన్ని దరఖాస్తు దారులకు పూర్తిస్థాయిలో అందించాలని మండల ప్రత్యేకధికారి భవాని శంకర్ అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోమండల స్థాయి అధికారులతో వీక్లీ (జేకేసి) జగనన్నకు చెబుదాం ప్రోగ్రామ్ పై జరిగిన సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. అన్ని శాఖలకు సంబంధించి జగనన్నకు చెబుదాం ప్రోగ్రామ్ పై సమీక్షిస్తూనే, ఈనెల 10వ తేదీన జరగనున్న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవము సందర్భముగా మెడికల్ అండ్ హెల్త్ సిబ్బందితో అందరు మండల స్థాయి అధికారులు చేపట్టవలసిన అంశాలకు సంబంధించి సూచనలు జారీ చేస్తూ, విద్యార్థుల అందరికి డి వార్మింగ్ టాబ్లెట్లు మింగినట్లు చూడవలసినదిగా తెలియజేశారు. ఈ సమావేశంలో ఆయనతో పాటుగా ఎంపీడీవో చంద్రకుమారి, ఎంఈఓ దేవేంద్రరావు, వైద్యాధికారులు, తదితరులున్నారు.

ఆకట్టుకున్న తల్లిపాల వారోత్సవం

విశాలాంధ్ర -సోంపేట:పట్టణంలోని శ్రీశయనవీధిలో జెసోంపేట 1 వద్ద ఏర్పాటు చేసిన తల్లిపాల వారోత్సవాలు అందరినీ ఆకట్టుకున్నాయి. బాలింతలకు, చంటి పిల్లలకు ఇచ్చే పాలప్యాకెట్లుతో చక్కనైనా ఆకృతిని ఏర్పాటుచేసి వైద్యసిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది హాజరైన సభ్యులకు తల్లి పాల ఆవశ్యతకను వివరించారు.

బీజేపి ఓబీసీ మోర్చ జిల్లా ఉపాధ్యాక్షుడుగా మన్మధరావు

విశాలాంధ్ర -కోటబొమ్మాళి : భారతీయ జనతపార్టీ ఓబీసీ మోర్చ జిల్లా ఉపాధ్యాక్షుడుగా మండలం గంగరంవెళ్ళిపేట గ్రామానికి చెందిన మాజీ సైనిక అధికారి, బిజేపీ సినియర్ నాయకులు మెట్ట మన్మధరావును నియామిస్తూ శనివారం పార్టీ అధిస్ఠానం ఉత్తర్వులు జారీ చేసింది. మన్మధరావు గత కొనేళ్లుగా బీజేపి పార్టీకు అందించిన సేవలను గుర్తించి ఆయనకు పార్టీ ఈ బాద్యతలను అప్పజెప్పిందని బీజేపీ ఓబీసీ మోర్చ జిల్లా అద్యక్షుడు అట్టాడ రాజేష్ తెలిపారు. తనపై నమ్మకంతో పార్టీ పెద్దలు అప్పజెప్పిన బాద్యతను నమ్మకంతో పనిచేసి పార్టీకి మంచి గుర్తింపు తీసుకువస్తానని మన్మధరావు తెలిపారు. మన్మధరావు ఎన్నిక పట్ల జిల్లా బీజేపీ నాయకులు, మండల బీజేపీ నాయకుల హర్షం వ్యక్తం చేశారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఏపీటీఎఫ్ నిరసన

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : పాఠశాల ప్రదానోపాధ్యాయులు బదిలి అయిన పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు జీతాలు వెంటనూ చెల్లించాలని, అలాగే కొత్తగా మంజూరు అయిన ఎంఈఓ-2లను కూడా జీతాలు చెల్లించడానికి సంకేతిక సమస్యలు ఎదురవుతున్నాయని వాటిని వెంటనే పరిష్కరించాలని మండల ఏపీటీఎఫ్ అద్వర్యంలో శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఉపాధ్యాయులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి ఉపాధ్యాయులకు రావాల్సిన రెండు నెలల జీతబాత్యాలను వెంటనే చెల్లించాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో ఏపీటీఎఫ్ నాయకులు పప్పల భూనుమూర్తి, జీవి రమణ, చల్ల కేశవరావు, హనుమంతు శివప్రసాద్, సనపల కరుణ్‌కుమార్, దుంపల రామారావు, రోణంకి వేణుగోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

తూనికల ప్రకారం అందించాలి

- సివిల్ సప్లై జిల్లా అధికారి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-మెళియాపుట్టి : ప్రభుత్వం ద్వారా సరఫరా జరుగుతున్న బియ్యం తదితర సరుకులు తూనికల ప్రకారం అందించాలని సివిల్ సప్లై జిల్లా అధికారి శ్రీనివాసరావు అన్నారు. శనివారం మధ్యాహ్నం ఆయన మెళియాపుట్టి మండల కేంద్రంలో గల సివిల్ సప్లై గిడ్డంగిని ఆకస్మికంగా సందర్శించి గిడ్డంగిలోనున్న సరుకుల నిల్వలతో పాటు రికార్డులను ఇటీవల కాలంలో కొత్తగా వచ్చిన వేయింగ్ మిషన్లు పరిశీలన చేశారు.

రేషన్ సరుకులతో పాటు ప్రజలకు కందిపప్పు ఇవ్వడం లేదని ప్రశ్నించడంతో కేవలం బియ్యం, పంచ దారలు మాత్రమే అందించడం జరుగుతుందన్నారు. అంతకు మునుపు టెక్కలి గిడ్డంగిని సైతం పరిశీలించినట్లు తెలియజేశారు.

'విజయకుమార్ దొర'కు పరామర్శ

విశాలాంధ్ర-కాశీబుగ్గ : మాజీ ఎమ్మెల్యే హనుమంతు అప్పయ్యదొర కుమారుడు విజయకుమార్ దొర విశాఖపట్నం ఒక ప్రైవేటు ఆసుపత్రిలో కాలు శస్త్రచికిత్స చేసుకున్న సమాచారం తెలుసుకున్న వజ్రపుకొత్తూరు పిఎసిఎస్ మాజీ చైర్మన్ దువ్వాడ హేంబాబుచౌదరి, తలగాన నర్సింహులు విశాఖ వెళ్లి దొరను పరామర్శించి ఆరోగ్య సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తండ్రి అప్పయ్యదొర అడుగు జాడల్లో రాజకీయాల్లోకి వచ్చి ఆయన ఆశయ సాధన దిశగా అడుగులు వేయాలని అభిలషించారు.

మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-నందిగాం : మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం నందిగామ మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ నడుపూరు శ్రీరామ్ మూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్, జడ్పిటిసి సభ్యురాలు పేరాడ భార్గవి పాల్గొన్నారు. ఈ సమావేశంలో తిలక్ మాట్లాడుతూ మండలంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు పూర్తిస్థాయిలో భాగస్వాములు కావాలని, అభివృద్ధి పనులు అంగన్వాడీ భవనాలు పనులు దృష్టి పెట్టాలని సూచించారు. సమావేశంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్, నాడు-నేడు పనులు వ్యవసాయ శాఖ వైద్య ఆరోగ్యశాఖ తాగనీటి సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో వంశధార అధికారులపై సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ కార్యక్రమం ఎంపీడీవో శివప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైఎస్ ఎంపిపి రాగల లక్ష్మీకాంతం తహసిల్దార్ పద్మావతి ఎంపిటిసి లు సర్పంచులు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

నవజాత శిశువుకు తల్లిపాలు

విశాలాంధ్ర-ఆమదాలవలస: నవజాత శిశువులకు తల్లిపాలు ఎంతో ఆరోగ్యకరమని ప్రధానోపాధ్యాయులు బి కుమారస్వామి అన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆమదాలవలస ప్రాజెక్ట్ పరిధి చింతాడ సెక్టర్ లో శ్రీ కోదండ రామాలయంలో తల్లిపాలు వారోత్సవాలు కార్యక్రమం శనివారం జరిగింది. చింతాడ హై స్కూల్ హెచ్ఎం బోర కుమార్ స్వామి మాట్లాడారు. సచివాలయం కన్వీనర్ బోర రమణయ్య, సచివాలయం సిబ్బంది హెల్త్ సెక్రటరీ బి భారతి, ఉమెన్ ప్రొడక్ట్స్ బి శోభన చింతాడ సచివాలయం పరిధిలో అంగనవాడి సెంటర్స్ టీచర్స్ అండ్ హెల్పర్స్ అలాగే గేటు సచివాలయం పరిధిలో గల అంగన్వాడి టీచర్స్ మరి ఆశ వర్కర్ మరియు గ్రామ ప్రజలు లబ్ధిదారులు అందరు పాల్గొన్నారు. అంగన్వాడి టీచర్లు జి భారతి, డి రాజులమ్మ, సిహెచ్ జ్యోతిలక్ష్మి, సిహెచ్ కృష్ణవేణి, పి వాసుదేవమ్మ, పి రమాదేవి, పి నాగమణి, పి జయలక్ష్మి, జి భారతి, ఎస్ కనకం, ఆశ కార్యకర్త వై నిర్మల, అంగనవాడి హెల్పర్ డి స్వర్ణకుమారి, జి లక్ష్మిలు వున్నారు.

మెడికల్ మాఫియా పై చర్యలు తీసుకోండి

డీఎంహెచ్ఓని కోరిన ఏఐవైఎఫ్ నాయకులు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మెడికల్ మాఫియాను నిలువరించేందుకు చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మొజ్జాడ యుగంధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొన్న శ్రీనివాసరావు లు డి ఎం హెచ్ ఓ ఆఫీస్ ఏవో పైడి రమణ కి వినతి పత్రం ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ అనేక ల్యాబ్, హాస్పిటల్ టెస్టులకు సంబంధించిన ధరల పట్టికను డిస్ప్లే చేయకుండా నిబంధనలకు విరుద్ధంగా వేలాది రూపాయలను వసూలు చేస్తున్నారని, ఒకే రకమైన పేర్లతో అక్షరాలు మార్చి నాసిరకం బోగస్ మందులను విచ్చలవిడిగా విక్రయిస్తూ, ఫార్మా కంపెనీలు, మెడికల్ ఏజెన్సీలు పెద్ద ఎత్తున కమిషన్లు ఇస్తూ కొన్ని రకాల మందులను మాత్రమే మెడికల్ షాపుల్లో, హాస్పిటల్లో అందుబాటులో ఉంచుతున్నారని , సేవా దృక్పథాన్ని పక్కన పెట్టి వ్యాపార దృక్పథంతో పేద,బడుగు బలహీన వర్గాల ప్రజల అమాయకత్వాన్ని అలుసుగా తీసుకొని లక్షలాది రూపాయలు దండుకుంటున్న పరిస్థితి జిల్లా కేంద్రంలో ఉందని, హాస్పిటల్స్,ల్యాబ్, మెడికల్ షాపులు ఏజెన్సీలపై దాడులు నిర్వహించి చర్యలు తీసుకోవాలని జిల్లా స్థాయిలో ఉన్న మెడికల్ మాఫియా అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు రాము, కర్ణ వీరుడు,సాంబ తదితరులు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే రెడ్డి శాంతి

విశాలాంధ్ర-మెళియాపుట్టి : గర్భిణీలు, బాలింతలకు ప్రభుత్వం అందిస్తున్న వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మెలియాపుట్టి మండల కేంద్రంలో గల కమలా కళ్యాణ మండపంలో శనివారం స్త్రీ శిశుసంక్షేమ శాఖ అధ్వర్యంలో నిర్వహించిన వైఎస్సార్ సంపూర్ణ పోషణ, తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాలలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కరమన్నారు. తల్లిపాల ఆవశ్యకతను తెలిపారు. అనంతరం శ్రీశిశుసంక్షేమ శాఖ వారు ఏర్పాటుచేసిన పోషక పదార్థాల స్టాల్స్‌ను పరిశీలించి పలు పౌష్టికాహార వంటకాలును పరిశీలించారు. సంపూర్ణ పోషక పదార్థాల కిట్లును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు ఐసిడిఎస్ పిడి జయభారతి, పాతపట్నం సిడిపివో విమలారాణి, ప్రత్యేకధికారి భవానీ శంకర్, అధికారులు, ప్రజాప్రతినిధులు, అంగన్వాడి సిబ్బంది, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్‌ను సందర్శించిన వర్సిటీ విద్యార్థిని

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ ఇంజినీరింగ్ కళాశాలలో సిఎస్ ఈ బ్రాంచ్ లో తృతీయ సంవత్సరం చదువుతున్న బండి రజని ఈనెల 12 వ తేదీన న్యూఢిల్లీలోని పార్లమెంట్ ను సందర్శించింది. వర్సిటీలో ఎన్ఎస్ఎస్ విభాగంలో చురుకుగా ఉంటున్న ఈ విద్యార్థిని పలు జాతీయ సేవా కార్యక్రమాల్లో పాల్గొని ప్రతిభ కనబరిచింది దీంతో ఈ విద్యార్థిని తో పాటు వర్సిటీ అనుబంధ కళాశాలలకు చెందిన ముగ్గురు విద్యార్థులకు కూడా పార్లమెంటును సందర్శించే అవకాశం దక్కింది వీరికి శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు దగ్గరుండి పార్లమెంటు భవనం గ్రంథాలయం రాజ్యాంగ పీఠిక తదితర వాటిని చూపించారు విద్యార్థిని రజినీని విసి ప్రొఫెసర్ నిమ్మ వెంకటరావు వర్సిటీ రిజిస్టర్ ప్రొఫెసర్ సిహెచ్ ఎ రాజేంద్రప్రసాద్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి హెచ్ రాజశేఖర్ విభాగాధికారి డాక్టర్ రామకృష్ణ అభినందించారు.

త్వరలో డిగ్రీ సెమిస్టర్ ఫలితాలు విడుదల

విశాలాంధ్ర -ఎచ్చెర్ల: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ అనుబంధ డిగ్రీ కళాశాల విద్యార్థుల ఆరవ సెమిస్టర్ ఫలితాలను రెండు వారాల్లోగా విడుదల చేస్తామని పరీక్షల విభాగం డీన్ డాక్టర్ ఎస్ ఉదయ్ భాస్కర్ తెలిపారు సిటీలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సిహెచ్ఎ రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన డైల్ యువర్ యూనివర్సిటీ ఫోన్ ఇన్ లైవ్ కార్యక్రమంలో జరిగింది డిగ్రీ పీజీ కోర్సుల అడ్మిషన్లు ఫలితాలు పునః మూల్యాంకనం తదితర వాటిపై పలువురు విద్యార్థులు ఫోన్ ఇన్ లైవ్ లో మాట్లాడి తెలుసుకున్నారు సెమిస్టర్ విధానం రాకమునుపు చదివి తప్పిన విద్యార్థుల కోసం డిగ్రీ స్పెషల్ డ్రైవ్ పరీక్షలను ఈ ఏడాది నిర్వహించడం లేదని డీన్ తెలిపారు డిగ్రీ నాలుగవ సెమిస్టర్ ఫలితాలు నెలాఖరు నాటికి విడుదల చేస్తామన్నారు పీజీ అడ్మిషన్ల కౌన్సిలింగ్ ఇంకా ప్రకటించాల్సి ఉంది అన్నారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బిడ్డిక అడ్డయ్య డాక్టర్ సిహెచ్ రాజశేఖర్ కాన్ఫిడెన్షియల్ విభాగం దీని డాక్టర్ ఎం అనురాధ బి సి డి ఈ కోఆర్డినేటర్ అజయ్ కుమార్ ప్లేస్మెంట్ ఆఫీసర్ విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలతో పర్యావరణ రక్షణ

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : ప్రస్తుత పరిస్థితుల్లో కాలుష్యం వల్ల ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని, ఆరోగ్య పరిస్థితులు కూడా ప్రభావితం అవుతున్నాయని ఎమ్పీపి బోర పుష్ప అన్నారు. శనివారం టి.బరంపురం పంచాయితీ కె. శాసనం గ్రామంలో ఉపాధి హామీ పథకం క్రింద మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొని ఎమ్పీపి పలు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు ప్రతీ ఒక్కరు మొక్కల పెంపకాన్ని అలవర్చుకుంటే పచ్చదనం పెరిగి వాతావరణ సమతుల్యత ఏర్పడుతుందని, కాలుష్యం బారి నుండి రక్షణ పొందవచ్చుని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు సర్పంచ్ కారంగి త్రినాధ్, కారంగి మోహన రావు, క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

'ఆడుదాం ఆంధ్ర' 17 సంవత్సరాలు దాటినవారు మాత్రమే అర్హులు

- స్టేట్ లెవల్లో నవంబరు 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకు విశాఖలో పోటీలు
- జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం: ఆడుదాం ఆంధ్ర అక్టోబరు 2వ తేదీ నుంచి నవంబరు 8వ తేదీ వరకు గ్రామ సచివాలయం నుంచి స్టేట్ లెవెల్ వరకు ఐదు విభాగాలలో యువతీ, యువకులకు క్రీడా పోటీలుని అందులో కబాడీ, వాలీబాల్, ఖోఖో, బ్యాడ్మింటన్ మరియు క్రికెట్ విభాగాలలో గ్రామ సచివాలయం పోటీలలో పాల్గొని ఎవరైతే విన్నర్స్ గా ఉంటారో వారికి స్పోర్ట్స్ కిట్స్ ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టరెట్ సమావేశమందిరంలో కమిటీ ఏర్పాటుకు సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 30 మండలాల్లో, 8 నియోజకవర్గాలో గ్రౌండ్స్ మేపింగ్ చేయాలన్నారు. విద్యా శాఖ అధికారులు ప్రధాన పాత్ర వహించాలన్నారు. రవాణా సౌకర్యం నిమిత్తం రవాణా శాఖ సంబంధిత ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. మండలం, నియోజకవర్గం స్థాయిలో భోజన సౌకర్యాలకు ముందస్తు చర్యలు చేపట్టాలని పౌర సర్ఫరాల అధికారికి సూచించారు. టెక్నికల్ కమిటీ స్థానికంగా కావలసిన ఏర్పట్లు చేపట్టాలన్నారు. జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ నోడల్ ఆఫీసర్ అన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో విధులు నిర్వహించాలన్నారు. అన్ని జూనియర్ కళాశాలలకు, డిగ్రీ కళాశాలలకు సమాచారం అందజేయాలని ఆర్.ఐ.ఓ, ఎ.పి.సికి సూచించారు. సెట్విజ్ సి.ఈ.ఓ ప్రసాద రావు మాట్లాడుతూ గ్రామ సచివాలయం పోటీలలో పాల్గొని ఎవరైతే విన్నర్స్ గా ఉంటారో వారికి స్పోర్ట్స్ కిట్స్ వాటితో మండలస్థాయిలో జరుగు పోటీలకు హాజరు కావాల్సి ఉంటుందని, మండల స్థాయిలో గెలుపొందిన విజేతలకు నగదు బహుమతి ఇవ్వబడుతుందన్నారు. అలాగే మండల స్థాయిలో గెలుపొందిన వారికి నియోజకవర్గ స్థాయిలో పోటీలు నిర్వహించబడును. ఈ నియోజకవర్గ స్థాయిలో ఎవరైతే విజేతలుగా ఉంటారో వారికి నగదు బహుమతి ఇవ్వబడును. అలాగే ఎవరైతే నియోజకవర్గస్థాయిలో విన్నర్స్ గా ఉంటారో వారికి జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించబడును. జిల్లా స్థాయి పోటీల్లో ఎవరైతే విన్నర్స్ ఉంటారో వారికి కూడా నగదు బహుమతి మరియు స్టేట్ లెవల్ లో జరిగే పోటీలకు అర్హత సాధిస్తారు. స్టేట్ లెవల్ పోటీలు నవంబరు 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకు విశాఖపట్నం నందు నిర్వహించబడును. స్టేట్ లెవల్ లో ఎవరైతే విన్నర్స్ గా ఉంటారో వారికి నగదు బహుమతి మరియు ట్రోఫీలు 8వ తేదీ ముఖ్యమంత్రిచే అందజేయబడుతుందన్నారు. ఈ పోటీలలో పాల్గొనుటకు 17 సంవత్సరాలు దాటిన వారు మాత్రమే అర్హులని, ఈ పోటీలను గ్రామ సచివాలయం నుండి జిల్లా స్థాయి వరకు నిర్వహించుటకు జిల్లా కలెక్టర్ వారి అధ్యక్షతన కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశానికి ట్రైని కలెక్టర్ రాఘువేంద్ర మీనా, డి.ఆర్.డి.ఎ, పి డి డా. విద్యాసాగర్, నగరపాలక సంస్థ కమీషనర్ ఓబులేసు, జిల్లా పరిషత్ సి.ఇ.ఓ వెంకట్ రామన్, జిల్లా పంచాయతీ అధికారి రవికుమార్, ఎ.పి.సి జయప్రకాశ్, గృహనిర్మాణ సంస్థ పి.డి గణపతి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి బి. మీనాక్షి, సి.పి.ఓ లక్ష్మి ప్రసన్న, ఎన్ వై కె కోఆర్డినేటర్ ఉజ్వల్, జిల్లా పర్యాటక అధికారి ఎన్ నారాయణరావు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇఇ రామా రావు నాయుడు, చీఫ్ కోచ్ శ్రీధర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సీతకొండలో బాంబులు పెట్టి తవ్వకాలు..!

ఇలాంటి చర్యతో మండలం మొత్తం భూమి కంపిస్తోంది : ఎంపీపీ వెల్లడి

విశాలాంధ్ర-కవిటి : మండల పరిధిలో గల సీత కొండ లో బాంబులు పెట్టి త్రవ్వకాలు చేస్తున్నారని ఇలా చేయడంవల్ల మండలం మొత్తం భూమి కనిపిస్తుందని ఈ విషయంపై అధికారులు దృష్టి సారించాలని వైస్ ఎంపీపీ పూడి నేతాజీ సూచించారు. ఈమేరకు శనివారం మండల కేంద్రమైన కవిటి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కడియాల పద్మ ప్రకాష్ అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖ అధికారులు తమ తమ నివేదికలను చదివి వినిపించారు. ఈ తరుణంలో వైస్ ఎంపీపీ పూడి నేతాజీ మాట్లాడుతూ విద్యుత్ సమస్యలతో తరచూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని సమస్యను వివరించేందుకు విద్యుత్ శాఖ ఇన్చార్జి ఏ ఈ నేతాజీకి ఫోన్ కాల్ చేస్తే కనీసం స్పందన లేదని మిస్డ్ కాల్ చూసి అయినా తిరిగి కాల్ చేయలేదని అసహనం వ్యక్తం చేశారు. అలాగే ఉపాధి హామీ పథకం ద్వారా గొనామారి గడ్డ లో పూడిక తీత పనులు చేపట్టాలని కోరారు. ఈ పనులు చేపట్టడం వల్ల వర్షాకాలంలో పంటచేలు ముంపునకు గురికాకుండా ఉంటాయని తద్వారా రైతులకు న్యాయం జరుగుతుందని తెలిపారు.ఇదే సందర్భంలో పిఎసిఎస్ అధ్యక్షుడు దేవరాజ్ సాహూ మాట్లాడుతూ మండలంలో విద్యుత్ శాఖ అధికారులు నిద్రాణంలో ఉన్నారని తమ పంచాయతీ పరిధిలో వ్యవసాయ పంప్ సెట్లకు విద్యుత్ లేక,సరైన వర్షాలు కురవక రైతులు పంట విరామం ప్రకటించారని తెలిపారు.మండలం మొత్తం వ్యవసాయ పంప్ సెట్లకు విద్యుత్ సరఫరా విషయంలో రైతులు అవస్థలు పడుతున్నారని నాట్లు వేసే సమయంలో విద్యుత్ కోతలు అవసరమా అని ప్రశ్నించారు.ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్ మాట్లాడుతూ తితిలి తుఫాన్ సమయంలో ఉద్యానవన రైతులు తీవ్రంగా నష్టపోయారని ఐదు లక్షల కొబ్బరి మొక్కలు ఉద్దాన ప్రాంత రైతులకు అందజేసేలా చర్యలు చేపట్టాలని జెడ్పి చైర్ పర్సన్ విజయమ్మ మాజీ ఎమ్మెల్యే సాయిరాజ్,ఎమ్మెల్సీ నర్తు రామారావు చొరవతో జిల్లా కలెక్టర్ ను కోరగా సానుకూలంగా స్పందించారని ఈ సందర్భంగా తెలియజేశారు.గతంలో ఉపాధి హామీ పథకం ద్వారా కొబ్బరి మొక్కలు అందజేసిన రైతులకు ఈ పథకం వర్తించదని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సూర్యనారాయణ రెడ్డి,తహసీల్దార్ పి శేఖర్, మండల కో ఆప్షన్ సభ్యులు పాండవ చంద్రశేఖర్,ఏఎంసి ఉపాధ్యక్షుడు నీలయ్య , ఎంపీటీసీలు,సర్పంచులు,వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు వర్తింపు : స్పీకర్ తమ్మినేని

విశాలాంధ్ర-పొందూరు: రాష్ట్రంలో అర్హత ప్రమాణికంగా లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు గుర్తింపు తో నేరుగా ప్రజల చెంతకు అందించే ఆదర్శ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కిందని ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. శనివారం పొందూరు మండలంలో కింతలి గ్రామ%శీ%లో రెండవ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు.పలు గడపలకు వెళ్లి లబ్ధిదారులతో నేరుగా మాట్లాడారు. ప్రభుత్వ పథకాలు సక్రమంగా చేరుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ సేవలు, పథకాలు ఎలా ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు గడిచిన నాలుగేళ్ల లో ప్రభుత్వం వివిధ పథకాల రూపంలో అందించిన ఆర్థిక ప్రయోజనాలను వివరించారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పరిపాలన ఎలా ఉందో అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన వారికి నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేసి ఆర్థిక భరోసా కల్పిస్తున్నారన్నారు. నిరుపేదల గౌరవాన్ని పెంచేలా జగన్ ప్రభుత్వ%శీ% అడుగులు వేస్తుందన్నారు. జగన్మోహన్ రెడ్డి ఆలోచన, ఆశయానికి ప్రతిరూపంగా ఉన్న గడపగడపకు మన ప్రభుత్వ లక్ష్యం ఉద్దేశాన్ని ఆయన ప్రజలకు వివరించారు. ప్రజాసమస్యల పరిష్కారమే ప్రథమ కర్తవ్యం అన్నారు.సాంకేతిక పరమైన సంక్షేమ పథకాలు అందకపోతే, గ్రామ సచివాలయం ద్వారా దరఖాస్తులు సమర్పించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో పి ఎ సి ఎస్ అధ్యక్షులు కొంచాడ రమణ మూర్తి, మండల పార్టీ అధ్యక్షులు పప్పల రమేష్ కుమార్, పట్టణ పార్టీ అధ్యక్షులు గాడు నాగరాజు మార్కెట్ కమిటీ చైర్మన్ బడాన సునీల్, స్థానిక నాయకులు సింగూరు సూర్యనారాయణ సింగూరు తేజేశ్వరరావు పైడి రాంప్రసాద్ బొమ్మాలి శేషగిరి కిల్లి సన్యాసిరావు పైడి లక్ష్మణరావు పైడి రంగనాథం పైడిపెద్ది గారి ప్రసాదు సూర సత్యనారాయణ, సూర ఆనందరావు తదితర వైయస్సార్ పార్టీ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

ప్రతి సంఘానికి అంతర్గత ఆడిట్ తప్పనిసరి - ఏటీఎం కూర్మా రావు

విశాలాంధ్ర-ఆమదాలవలస: పంచ సూత్రాలు పాటిస్తున్న ప్రతి స్వయం శక్తి సంఘానికి, గ్రామ సంఘాలకు ప్రతినెలా వారి లెక్కలను పారదర్శకంగా ఉండడానికి, సిబ్బంది అంతర్గత ఆడిట్ చేయించాలని వైయస్సార్ క్రాంతి పదం అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ పైడి కూర్మారావు సూచించారు. మండల మహిళా సమాఖ్యలో ఎం.ఎం.ఎస్. అధ్యక్షురాలు తమ్మినేని ధనలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన పాలకవర్గ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అన్ని సంఘాలు ఏ గ్రేడ్ లో ఉండేటట్లు అక్కడ పనిచేసిన వి.వో.ఏ.లు బాధ్యత తీసుకోవాలని తెలిపారు. ప్రతి సంఘం కూడా గ్రామ సంఘంలో నెలవారి పొదుపు చేయాలని, ప్రతి గ్రామ సంఘం కూడా మండల సమాఖ్యలో నెలవారి కనీసం500 రూపాయలు పొదుపు చేస్తూ ఉండాలని సూచించారు. సంఘాలు గ్రామ సంఘాలు తమ సొంత నిధులను సక్రమముగా వినియోగించుకోవాలని, వాటిపై వచ్చిన వడ్డీలు తమ సంఘాల కే చెందుతాయని అవగాహన కల్పించారు. ప్రభుత్వం కేవలం 9% వడ్డీకే శ్రీనిధి రుణాలను మంజూరు చేస్తున్నట్లు వాటిని ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలకు సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. శ్రీనిధి రుణాల మంజూరులో సంఘానికి ఎలాంటి ఖర్చు ఉండదని, ప్రాస సింగ్ చార్జీలు గాని, డాక్యుమెంటేషన్ చార్జీలు గాని ,మెయింటినెన్స్ చార్జీలు గాని, ఇన్స్పెక్షన్ చార్జీలు గాని ,వసూలు చేయరని ప్రస్తుత బ్యాంకు రుణాలపై వేస్తున్న అదనపు చార్జీల గురించి అవగాహన కల్పించారు. తీసుకున్న రుణాలను జీవనోపాదులను మెరుగుపరుచుకోవడానికి, కుటుంబ ఆదాయాన్ని పెంపొందించుకోవడానికి మాత్రమే వినియోగించుకోవాలని తెలిపారు ,లేకపోతే వడ్డీతో తిరిగి చెల్లించడం సభ్యురాలికి భారం అయ్యి ,ఆ ప్రభావం రేపు సంఘం మీద పడుతుందని , సంఘం అప్పును తిరిగి చెల్లించడంలో బకాయి పడి ఓవర్ డ్యూస్ అయ్యే అవకాశాలు ఉంటాయని, వాటన్నింటినీ ముందే అంచనా వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య కార్యదర్శి వేణమ్మ ,కోశాధికారి రేణుక, ఆఫీసుసిబ్బంది పాలకవర్గ సభ్యులతోపాటు వి.వో.ఏ.లు క్లస్టర్ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

హైవేలోకి వాహనాలు ప్రవేశించినప్పుడు ప్రమాదాలకు అవకాశం ఉంది

- నిబంధనలు అతిక్రమించిన వారికి అపరాధ రుసుము
- హైవేపై పార్కింగ్ చేస్తే అపరాధ రుసుము
- హైవే అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లాఠకర్



విశాలాంధ్ర -శ్రీకాకుళం: జిల్లాలో పోలీస్, రవాణా, రహదారులు భవనాలు,జాతీయ రహదారి శాఖలు సమన్వయంతో పనిచేసి రహదారి ప్రమాదాలను నివారించాలని జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లాఠకర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రహదారి భద్రతపై జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశం ఉప రవాణా కార్యాలయం ఆధ్వర్యాన శనివారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 172 కి.మీ మేర జాతీయ రహదారి ఉందని, అందువలన ప్రమాదాలు ఎక్కువగా జరగకుండా ఉండేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. సిసి కెమెరాలు ఏర్పాటు చేసి నిబంధనలు అదిగమించిన వారికి తప్పుడు మార్గంలో వెళ్లే వాహనదారులకు గుర్తించి అపరాధ రుసుము విధించాలని హైవే అధికారులను ఆదేశించారు. అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం ద్వారా ప్రమాదాలకు గల ప్రధాన కారణాలని, కావున హైవేపై స్పీడ్ లిమిట్ బోర్డులను ఇరువైపులా ఏర్పాటు చేయాలన్నారు. అతివేగం, మద్యం సేవించి వాహనం నడపటం వలన జరిగే ప్రమాదాలపై ప్రతి ప్రభుత్వ, ప్రైవేట్ వాహన డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. రేడియం స్టడ్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఎక్కువగా ప్రమాదాలు జరిగే స్థలాలైన చిలకపాలెం, కోష్ట తదితర ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.సిసి కెమెరాలు పనిచేసేలా చూడాలని, బారికేడ్లు, సమాచారం బోర్డులు, హైమాస్ట్ లైట్లు, అతివేగాన్ని నియంత్రించడం ద్వారా చాలావరకు రహదారి ప్రమాదాలను నివరించవచ్చని కలెక్టర్ అభిప్రాయ పడ్డారు. జిల్లా ఎస్పీ రాధికా మాట్లాడుతూ జిల్లాలో స్వీయ ప్రమాదాలు జరుగుతున్నట్లు గుర్తించామన్నారు. హైవేపై ఆగి ఉన్న వాహనాలను తగలడం ద్వారా, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా మరిన్ని ప్రమాదాలు జరుగుతున్నట్లు చెప్పారు. వీటిని నివారించేందుకు ప్రతి వాహనాన్ని ఆపి డ్రైవర్లకు సూచనలు చేస్తున్నామన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో గల హైవేలపై డ్రమ్ములను ఏర్పాటుచేసి, వేగాన్ని నియంత్రిస్తున్నట్లు చెప్పారు. ప్రమాదాలు జరిగే ప్రదేశాల్లో ఫ్లెక్సీ బ్యానర్లను ఏర్పాటు చేస్తున్నామని, ప్రమాదాల నివారణపై ప్రజల్లో చైతన్యం కలిగిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప రవాణా కమీషనర్ ఎం. శివరాంప్రసాద్, ట్రైనీ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, ఇంచార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి మురళీ కృష్ణ, జాతీయ రహదారుల సైట్ ఇంజనీర్ మహేష్ , జిల్లా అదనపు ఎస్.పి టి.పి. విఠలేశ్వర్, ఎం వి. ఐ పి. వి. గంగాధరరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి.మీనాక్షి, నగరపాలక సంస్థ కమీషనర్ చల్లా ఓబులేష్, ఆర్.అండ్.బి ఎస్.ఇ జాన్ సుధాకర్, డ్వామా పి.డి చిట్టి రాజు, ఇతర శాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ పటిష్టతకు కృషి

విశాలాంధ్ర-కవిటి / ఇచ్ఛాపురం : పార్టీ పట్ల అంకిత భావంతో పని చేసే వారికి తగిన గుర్తింపు ఖచ్చితంగా ఉంటుందని ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ అన్నారు. తెలుగు యువత నియోజకవర్గ స్థాయి కమిటీని అధీకృతంగా ఆయన ప్రకటించిన నేపథ్యంలో శనివారం కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను కలిసి కృతజ్ఞతలు తెలిపి సత్కరించారు. అధ్యక్షునిగా కాళ్ళ జయదేవ్, ప్రధాన కార్యదర్శిగా అశోక్‌కుమార్ బిసాయ్, ఉపాధ్యక్షులుగా రఘుపాత్రుని శ్రీనివాసరావు, పూడి ప్రవీణ్, నర్తు అప్పారావులతో పాటు ఐదుగురు చొప్పున కార్యనిర్వాహక కార్యదర్శులు, కార్యదర్శులు, ఒక సోషల్ మీడియా కోఆర్డినేటర్, ఇద్దరు అధికార ప్రతినిధులతో కూడిన కమిటీని ఎమ్మెల్యే ప్రకటించి, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కొత్త కార్యవర్గ సభ్యులు పార్టీ పటిష్ఠతకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని, అధికార పక్ష ఆగడాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి చైతన్యవంతులను చేసే దిశగా పని చేస్తామని అన్నారు.

ఆర్.ఆర్.మూర్తి మృతి పట్ల దిగ్భ్రాంతి

విశాలాంధ్ర -అరసవల్లి: రఘుపాత్రుని రామమూర్తి (ఆర్.ఆర్.మూర్తి) ఆకస్మిక మృతి పట్ల రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శనివారం సాయంత్రం ఆర్.ఆర్.మూర్తి గుండెపోటుతో మృతి చెందడం పట్ల మంత్రి సంతాపాన్ని ప్రకటించారు. 2019 సం.లో సమాచార పౌర సంబంధాల శాఖలో పౌర సంబంధాల అధికారిగా విధుల్లో చేరిన ఆయన ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులతో తత్సంబంధాలు కలిగి, అందరి మన్ననలను పొందారని మంత్రి తెలిపారు.

రాహుల్‌గాంధీకి ఊరట సంతోషకరం

విశాలాంధ్ర - అరసవల్లి: ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ మీద సూరత్ కోర్టు విధించిన రెండేళ్ల జైలు శిక్ష పై దేశంలోనే ఉన్నత స్థానం అయిన సుప్రీంకోర్టు భారీ ఊరట రాహుల్ గాంధీకి కలిగించిందని, సూరత్ వేసిన శిక్ష మీద సుప్రీంకోర్టు స్టే విధించిందని, అంతేకాకుండా ఆయన ఎంపీ పదవికి వచ్చిన ఏమి ముప్పు ఏమి ఉండకపోవచ్చు ఇది దేశ కాంగ్రెస్ కేడర్ కి సంతోషకరమైన వార్తని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మాజీ అధికార ప్రతినిధి మరియు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముస్తాక్ మొహమ్మద్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఆకట్టుకున్న చిన్నారి కీర్తనలు

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : ఈదుపురం గ్రామంలో శనివారం నిర్వహించిన సంగీత కార్యక్రమంలో చిన్నారి పటాన రాహిత్య ఆలపించిన అన్నమయ్య కీర్తనలు ఆకట్టుకున్నాయి. ఈదుపురంకు చెందిన ప్రముఖులు వాసు సిద్ధాంతి మొదటి వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి సంగీత గాన సభలో రాహిత్య తన గాత్ర విన్యాసాన్ని మహా గణపతిం కీర్తనతో ఆరంభించి అనేక అన్నమయ్య కీర్తనలు సినీ సంగీత కీర్తనలతో అలరించింది. ఈ కార్యక్రమానికి హార్మోనియం పై ఆల్ ఇండియా కళా రంగం ఎగ్జిక్యూటివ్ మెంబర్ (ఆంధ్రప్రదేశ్) తిప్పన ధనుంజయ, డోలక్‌తో హేమంత్ సహకరించారు. ఈకార్యక్రమంలో రామకృష్ణ సిద్ధాంతి, నర్తు గంగయ్య, బోర రామారావు, నారద కృష్ణమూర్తి, గ్రామ పెద్దలు, యువత పాల్గొన్నారు.

సమాచారశాఖ పి.ఆర్.ఓ ఆర్. ఆర్.మూర్తి ఆకస్మిక మృతి

విశాలాంధ్ర - శ్రీకాకుళం: జిల్లా సమాచార పౌరసంబంధాలశాఖ కార్యాలయంలో పిఆర్ఓగా పనిచేస్తున్న రఘుపాత్రుని రమణమూర్తి (54) శనివారం సాయంత్రం గుండెపోటుతో శ్రీకాకుళంలో ఆయన స్వగృహంలో మరణించారు. మూర్తి స్వగ్రామం ఇచ్ఛాపురం. శ్రీకాకుళం జిల్లాలో 2019 నుంచి పి.ఆర్.ఓ.గా విధులు నిర్వహిస్తున్నారు. కోవిడ్ విపత్కర పరిస్థితుల్లో అత్యుత్తమ సేవలు అందించి జిల్లా యంత్రాంగానికి తలలో నాలికలా వ్యవహరించారు. జర్నలిస్టులకు అధికారులకు మధ్య సమన్వయకర్తగా పనిచేసారు. మూర్తికి భార్య, ఇద్దరు అబ్బాయిలు ఉన్నారు. ఈయన మరణవార్త తెలుసుకున్న శ్రీకాకుళం జిల్లా జర్నలిస్టులు, సమాచార శాఖ అధికారులు, వివిధ శాఖల అధికారులు తండోపతండాలుగా మూర్తి ఇంటికి వెళ్లి పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు.